స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు తొలిసంపాదకులు: నెల్లూరు శ్రీరాములయ్య

జమీన్‌రైతు

సంపుటి:74 సంచిక:21 23.5.2003 శుక్రవారం 14పేజీలు వెలవెల : రూ.3.00

డి.ఆర్. ఉత్తమ సమ్మర్ ఆఫర

3Kg ఫ్యామిలీ ప్యాక్ చికెన్ బిర్యానీ/మటన్ బిర్యానీతో కూపన్ ఒక 500 రూ.ల కొనుగోలుపై పెన్ ఖాదీ పూర్తిగా ఉచితం.

వీకెండ్ డిజర్ట్ ఫెస్టివల్ ప్రతీరోజూ

పీకాలు, బర్ఫీలు, కాండీస్‌టీలు, రకరకాల ఐస్‌క్రీములు, ఫ్రూట్స్, డిజర్ట్స్, శీతల ఫలరసాలు జంగా మరియు రకరకాల గేమ్స్ - ఇంకా ఇంకా బహుమతులు. రూఫ్‌టాప్ రెస్టారెంట్‌లో 6-00 నుండి రాత్రి 10-00 వరకు శని, ఆదివారాలు మాత్రమే పిల్లలకు, పిల్లలకు స్పెషల్‌గా భోజనంపై 50% డిస్కౌంట్

ఆదివారాలు మాత్రమే మ॥ 12 నుండి 3 గంటల వరకు

సమ్మర్ స్పెషల్ బిరియాని బొనాంజ

చికెన్ బిరియాని రూ. 210-00

మటన్ బిరియాని రూ. 234-00

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

D.R. UTTHAMA ★★★ HOTEL

మిన్నంటుతూన్న వైఎస్ ప్రతిష్ట!

కాంగ్రెస్ నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పాదయాత్రకు స్వల్ప అంతరాయం. గోదావరి జిల్లాలలో మండుతున్న ఎండలకు శోష వచ్చి, సొమ్మసిల్లిపోయాడు. 50డిగ్రీల ఎండ; తట్టుకోవడం ఎవరికైనా సాధ్యంకాదు. అందులోనూ అంతకు ఒకటిన్నర నెలనుంచి నిలుపు, విరామం లేకుండా నడిచి, నడిచి అలసిన శరీరం కావడంతో మరీ అధికంగా తల్లడిల్లిపోయింది. దానితో రాజమండ్రిలో నిల్వక తప్పలేదు. వడదెబ్బ ఒక ప్రక్క, విరోచనాలు మరొక ప్రక్క, గ్యాస్ట్రిక్ సమస్యలు వేరొక ప్రక్క చుట్టుముట్టి తంటాలు పెట్టాయి. రాజశేఖరరెడ్డి ఎంతటి మొండిమనిషో ఇప్పుడర్థమైంది - అందరికీ! తన ఆరోగ్య సమస్యలు అట్టే పెట్టుకొని యాత్ర కొనసాగించడం మంచిదికాదని ఎవరెంత వారించినా ససేమిరా వినిపించుకోలేదు. ఆస్పత్రికి రమ్మంటే రాలేదు. దజను



మంది డాక్టర్లు ఆ తోటలోనే మంచం చుట్టూ నిలబడి అతికష్టం మీద ఆరు రోజులు మాత్రం ఆపగలిగారు. అదీ, పిసిసి తరపున ప్రతినిధిగా వచ్చిన రోశయ్యగారు పెద్దరికంతో గద్దించ బట్టి! ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, సిపిఐ, సిపిఎం నేతలతో పాటు అసంఖ్యాక ప్రజానీకం రాజశేఖరరెడ్డి యోగక్షేమాలు విచారించారు. ఆ ఆత్మ బలంతోనే కాబోలు - డాక్టర్ల అంచనాను తారుమారు చేస్తూ - రెట్టించిన ఉత్సాహంతో ఈ రోజు నుంచి మళ్లీ నడక మొదలు పెట్టారాయన.

పాదయాత్ర ప్రారంభంలోనే ప్రజలలో రాజశేఖరరెడ్డి పట్ల సదభిప్రాయం ఏర్పడింది. ప్యాక్షన్ నేతగా, నిత్య అసమ్మతీయుడిగా, ఆవేశపరుడిగా, ఉద్రేకిగా

తొరవ 8పేజీలో

ఎస్‌పి కరవుసాయానికి జిల్లా వ్యాప్త మన్నన!

ప్రజలకు, పోలీసుకు మధ్య సాన్నిహిత్యం పెంచను ఎస్పీ రాజేంద్రనాథ్ రెడ్డి కొత్త పద్ధతి కనిపెట్టాడు. కరవుతో అల్లాడుతున్న పేదలకు పోలీసుల చేత సహాయం అందిస్తున్నాడాయన. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరుపేదలను గుర్తించి, వారికి నెలరోజులకు సరిపడా బియ్యం, కందిపప్పు, కట్టుకోవడానికి గుడ్డలు పంచి పెడుతున్నారు. నేరస్తులు, వారినంటి పెట్టుకొని వుండే రాజకీయ నాయకులు తప్ప వేరొక రకం పురుగు కూడా గడప తొక్కడానికి ఇష్టపడని పోలీస్ స్టేషన్లలో మందలు మందలుగా

అమాయక పేదజనం కన్పిస్తున్నారిప్పుడు. కరవు ప్రభావం అధికంగా వుండే ఉదయగిరి, కావూరు తదితర మెట్ట ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరుగుతున్నది. ఇందుకోసం ఎస్పీగారు జిల్లాలో సంపన్నులకు అప్పులివ్వండంటే మాత్రం చాలా నిర్దయగా వ్యవహరిస్తున్నాయి. చట్టం ప్రకారం ప్రతి బ్యాంకు తన అప్పు మొత్తంలో 18శాతం రైతులకివ్వాలి. కాని ఏ ఒక్క బ్యాంకు కూడా ఈ నియమం పాటించడం లేదు. రైతులకివ్వడం కోసం నాబార్డు 6శాతం వడ్డీకు బ్యాంకులకు నిధులు అందజేస్తున్నది. కాని అవే బ్యాంకులు అదే డబ్బును రైతులకు 18శాతం వడ్డీకి ఇచ్చి లాభాలార్జిస్తున్నాయి. బ్యాంకింగ్ రంగం వ్యవసాయ రంగంపై చూపుతున్న సవతితల్లి ప్రేమకు ఈ రెండు అంశాలు ప్రత్యక్ష తార్కాణాలు. కమిటీ



తొరవ 8పేజీలో

రైతుల కోసం బ్యాంకులతో జనార్దనరెడ్డి సమరం!

ఆర్థిక వ్యవహారాలపై పార్లమెంటరీ స్టాండింగ్ ఛేర్మన్‌గా మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి తన నివేదిక సమర్పించారు. దాదాపు ఏడాది పాటు దేశంలోని ప్రతి రాష్ట్రమూ పర్యటించి, ప్రభుత్వాధిపతులతో సుదీర్ఘ సమావేశాలు నిర్వహించి, నిగ్గుతేల్చిన విషయ సంపుటి - ఈ నివేదిక. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితిపై స్థూల సమీక్ష చేశారు. 1990 తర్వాత రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి ఆందోళనకర స్థాయిలో దిగజారి పోతున్నదని; అనుత్పాదక ఖర్చులకు విపరీతంగా అప్పులు చేస్తుండడంతో రాష్ట్రాలు రుణాల ఊబిలో కూరకపోతున్నాయని; ఈ అప్పులను ఆపకపోతే అతి త్వరలోనే కొన్ని రాష్ట్రాలలో ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించక తప్పదని; ప్రభుత్వాల వ్యయ నిర్వహణలో ప్లానింగ్ కమిషన్ జోక్యం చేసుకొనాలని సిఫార్సు చేసింది నివేదిక. ఆర్థిక సంస్కరణలు వేగిర పరచడం, రాష్ట్రాలలో ఆర్థిక క్రమశిక్షణ పాటించడం తప్పనిసరి అని హెచ్చరించారు.

ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి, బ్యాంకింగ్, కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ, వ్యయం తదితర అంశాలపై అధ్యయనం జరపాలి. అందులో ప్లానింగ్ విభాగానికి సంబంధించిన నివేదిక ఇది.



తతిమావి తయారీలో వున్నాయి. జనార్దన రెడ్డి గారు తనకు నిర్దేశించిన విభాగాలకు

దేశంలోని బ్యాంకులలో వున్న లక్షలాది కోట్ల రూపాయల డిపాజిట్లలో 85 శాతం గ్రామీణ ప్రాంతాల వారు దాచుకొన్నవే. వాటితోనే బ్యాంకులు నడుస్తున్నాయి. పారిశ్రామికవేత్తలకు వేల కోట్లు అప్పులిస్తున్నాయి. అయితే అదే బ్యాంకులు అదే గ్రామీణ ప్రాంత రైతు

తొరవ 8పేజీలో

సగర్వం : ప్రాక్టీసు పెట్టి ఇప్పటికి 18 ఏళ్లు

చేసిన ప్రతి ఆపరేషన్ సక్సెస్

జిల్లాలోవీ డాక్టరుకు లేని అరుదైన రికార్డ్



డా॥ P.మోహనీరావు

M.S., D.N.B., (మద్రాసు)

Member Madras Urological Society

యూరాలజిస్ట్

(కిడ్నీ, ప్రోస్టేట్ మూత్రనాళ సర్జన్)

సాగర్ హాస్పిటల్

డా॥ రామచంద్రారెడ్డి హాస్పిటల్ OP బిల్డింగ్ వెనుక, ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు - 1. ☎: 2322038 (Hosp), 2332163 (Res.)

MATHS CLUB SOCIAL CLUB DRAWING & PAINTING CLUB


ESTD: 1989 Phones: 2341818, 2328760

VEDA VYASA HIGH SCHOOL

Near RTC, Aravinda Nagar, Nellore - 524 003

ముఖ్యమంత్రిగారి "ప్రతిభా అవార్డులు" పొందిన విద్యా సంస్థ

హాస్టల్ వసతి కలదు



LKG to 10th Admissions are in progress

6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగుమీడియం అడ్మిషన్లు జరుగుచున్నవి.

తెలుగుమీడియం 9వ తరగతిలో క్లాసు ఫస్టు విద్యార్థులకు 10వ తరగతిలో ఉచిత అడ్మిషను.

A.P. BALAJI Correspondent

SCIENCE EXPERIMENTS COMPUTER EDUCATION ADVENTURE CLUB PHOTOGRAPHY CLUB

LIBRARY PERIOD HEALTHY ATMOSPHERE

ఎంసెట్ ర్యాంకుల సామ్రాజ్యానికి అధిపతి శ్రీచైతన్య

ముందు తాను సాధించి, తర్వాత ఇతరులకు అవకాశమిచ్చింది!

EAMCET-2003

MEDICAL

STATE 2nd Rank — MEDICAL



Y.P.K. Kartheek

STATE 3rd Rank — MEDICAL



D. Samuel Sandeep

STATE 4th Rank — MEDICAL




Praneeth M

6th Rank — ENGINEERING




Narayana PNVL
H.T.No. 2601233

6th Rank — MEDICAL




Praveen Royal M
H.T.No. 4608385

7th Rank — MEDICAL



Swathi G
H.T.No. 4608486

9th Rank — MEDICAL



Rizwan Ahmed D
H.T.No. 3516191

100 లోపు ర్యాంకులు **56**

100 లోపు ర్యాంకులు **20**

మొత్తం ర్యాంకులు **1109**

సీట్లు పొందగల ర్యాంకులు **7773**

ఇంజినీరింగ్‌లోనూ, మెడికల్‌లోనూ కొనసాగిందిలా... అగ్రగామి ప్రైత్రయాత్ర!

మరోసారి రాష్ట్ర విద్యారంగంలో శ్రీచైతన్య అధికృత స్పష్టంగా కనిపించింది. ఎంసెట్ ర్యాంకుల సాధనలో శ్రీచైతన్య ప్రభంజనం అడుగడుగునా అగుపించింది. ఇంజినీరింగ్‌లోనూ, మెడికల్‌లోనూ అత్యుత్తమ ర్యాంకులు, అత్యధిక ర్యాంకులు సొంతం చేసుకుని శ్రీచైతన్య అగ్రస్థానాన్ని నిలబెట్టుకుంది. రాష్ట్రంలో ఇంజినీర్లు, డాక్టర్లు అవ్వాలనుకునే వేలాది విద్యార్థుల కలలు సాకారం చేసే తిరుగులేని వేదికగా శ్రీచైతన్య కొనసాగుతోంది. సీనియర్ ఇంటర్-2003 ఫలితాలలో రాష్ట్రస్థానాలు సాధించిన ఎందరో విద్యార్థులలో ఎంసెట్ ర్యాంకులు సాధించిన వారు అతి స్వల్పం కాగా, శ్రీచైతన్యలో మాత్రం ఇంటర్‌లో రాష్ట్ర స్థానాలను సాధించిన విద్యార్థులు అధిక శాతం ఎంసెట్ ర్యాంకులు సాధించడం విశేషం. ఈ ఫలితాలే చెప్పాయి శ్రీచైతన్య బోధనా పటిష్టత ఏమిటో, శ్రీచైతన్య విద్యావిధానాలెంత అత్యుత్తమమైనవో. ఈ విజయాలే చెప్పాయి అగ్రస్థానం ఎవరిదో, అద్భుత విజయాలెవరివో. అత్యుత్తమ ఫలితాలను, విద్యార్థుల అభివృద్ధిని మాటలలో కాక చేతలలో చూపించిలా శ్రీచైతన్య

MEDICAL

11th RANK



Surabhi Pathak
H.T.No. 3522197

12th RANK



Ajesh Raj Sakse
H.T.No. 3501320

14th RANK



T.R.J Chandrika
H.T.No. 4703385

24th RANK



Rohan
H.T.No. 3522196

24th RANK



K. Ram Gopal A
H.T.No. 4608041

24th RANK



V. Subba Reddy A
H.T.No. 4608578

26th RANK



V S Vamsidhar N
H.T.No. 4604221

28th RANK



Rama Krishna K
H.T.No. 4604188

31st RANK



Vinay Gopal N
H.T.No. 3509230

33rd RANK



Don Jose P
H.T.No. 3519075

36th RANK



E Haritha
H.T.No. 4703354

41st RANK



Srinivasa Reddy K
H.T.No. 4607468

42nd RANK



G.Swetha Gulabi
H.T.No. 3508172

43rd RANK



K Aiswarya
H.T.No. 4703112

44th RANK



P. Sridhar
H.T.No. 4703722

47th RANK



Aman Chandra D
H.T.No. 3516478

47th RANK



Sai Sudhakar Ch
H.T.No.4602258

49th RANK



Swapna Priya
H.T.No. 3514181

49th RANK



Lakshmi Chaitanya R
H.T.No. 4601714

50th RANK



Indupriya P
H.T.No. 4607601

52nd RANK



Nishank Kumar N
H.T.No. 3503327

53rd RANK



Chaitanya Kiran B
H.T.No. 4604303

54th RANK



Harshavardhan A
H.T.No. 4501767

56th RANK



P.L.N. Reddy
H.T.No. 4601001

58th RANK



G. Siva Kalyani
H.T.No. 4608190

59th RANK



S.Pallavi Reddy
H.T.No. 3516320

62nd RANK



Ch. Sushimitha
H.T.No. 4603433

62nd RANK



K. Naveen Reddy
H.T.No. 4604014

63rd RANK



K. Pradeep Kumar
H.T.No. 3523056

65th RANK



T. Aswini
H.T.No. 4604896

69th RANK



K. L. Prasanti
H.T.No. 4602124

69th RANK



Y.D.Vamsi
H.T.No. 4605297

70th RANK



R.Ch.Sravanthi
H.T.No. 4603326

73rd RANK

M. Hareesh
H.T.No. 4608676

73rd RANK

A.S. Sanjeevini
H.T.No. 3504169

74th RANK

Zma
H.T.No. 4606027

76th RANK

C. Satya Kanth
H.T.No. 4603192

76th RANK

R. Sateesh
H.T.No. 4607507

77th RANK

P. Sharada
H.T.No. 3503309

79th RANK

D.K. Prasad
H.T.No. 4605087

79th RANK

N. Hitya
H.T.No. 4607654

83rd RANK

P.L.V.N. Sai Ram
H.T.No. 3514234

90th RANK

A. Akhila
H.T.No. 3510274

90th RANK

Ch. Usha Rani
H.T.No. 4602482

90th RANK

S. Sunitha
H.T.No. 4604365

92nd RANK

D.A.V.S. Kumar
H.T.No. 3512183

92nd RANK

K.Chaitanya Reddy
H.T.No. 4605187

93rd RANK

J.K. Dorai Raj
H.T.No. 3408027

96th RANK

A. Vikaram
H.T.No. 4608088

99th RANK

G. Vineeth
H.T.No. 3523358

ENGINEERING

15th RANK

Naveen Reddy
H.T.No. 1545406

23rd RANK

Dharma Teja
H.T.No. 1415078

24th RANK

Yaswanth
H.T.No. 2727130

34th RANK

Gangadhar
H.T.No. 1408541

35th RANK

Satish
H.T.No. 1520216

39th RANK

Bhargava
H.T.No. 1533088

41st RANK

Sai Praveen
H.T.No. 2612835

42nd RANK

Vikram Reddy
H.T.No. 2610397

43rd RANK

Krishnam Raju
H.T.No. 2716098

44th RANK

N. Swathi Priya
H.T.No. 1548695

46th RANK

Gayathri
H.T.No. 1403655

48th RANK

Durga Satya Prasad
H.T.No. 2614339

49th RANK

Murali Krishna
H.T.No. 1528074

50th RANK

Vyshnavi
H.T.No. 2615132

54th RANK

Sujatha
H.T.No. 1556201

73rd RANK

K. Venkatesh
H.T.No. 1550356

74th RANK

Bhaskar Reddy
H.T.No. 2610341

84th RANK

Sita Rama Raju
H.T.No. 2727244

91st RANK

Rohan
H.T.No. 1531757

శ్రీ చైతన్య ఎంసెట్-2003 మెడికల్ ర్యాంకుల విశ్లేషణ	
10 లోపు ర్యాంకులు	6
100 లోపు ర్యాంకులు	56
500 లోపు ర్యాంకులు	284
1200 లోపు ర్యాంకులు	651
రిజర్వేషన్ల ద్వారా	458
మొత్తం ర్యాంకులు	1109

EAMCET-2004 MEDICAL & ENG. (BOTH MEDIA)
INTENSIVE & **LONG TERM COACHING**

స్క్రీనింగ్ టెస్ట్ జరుగు తేది మరియు అడ్మిషన్ల వివరాలను త్వరలో ప్రకటించగలము.

Admissions are in progress for Jr. Inter M.P.C, Bi.P.C, M.E.C Groups

శ్రీచైతన్య

శ్రీ చైతన్య ఎంసెట్-2003 ఇంజినీరింగ్ ర్యాంకుల విశ్లేషణ	
10 లోపు ర్యాంకు	1
100 లోపు ర్యాంకులు	20
500 లోపు ర్యాంకులు	91
1000 లోపు ర్యాంకులు	196
10000 లోపు ర్యాంకులు	1816
మొత్తం సీట్లు పొందగల వారు	7773

EYE ADS

• విజయవాడ, రెసిడెన్షియల్ బాలికలకు: ఫోన్స్ : 2582468, 2583601-5, రెసిడెన్షియల్ బాలురకు: ఫోన్స్ : 2554094, 5534090, 5534093, డేస్కాలర్స్ బాలబాలికలకు: ఫోన్స్ : 5529788, 2477288, 2438949 • హైదరాబాద్, రెసిడెన్షియల్ బాలురకు: ఫోన్స్ : 23040195, రెసిడెన్షియల్ బాలికలకు: ఫోన్ : 23043387, డేస్కాలర్స్ బాలబాలికలకు: ఫోన్స్ : 23040848, 24051134, 23053949, 27563115, 55827444, 55680382, 27124124, 55591035, 55348706 • విశాఖపట్నం, బాల బాలికల రెసిడెన్షియల్ మరియు డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 5562488, 2511900, 2571434, 2527878, 2575998 • విజయవాడ, బాల బాలికల రెసిడెన్షియల్ మరియు డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 2239936, 2237185 2251255 • గుంటూరు, బాల బాలికల రెసిడెన్షియల్ మరియు డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 2255663, 2232621 • ఏలూరు, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 227299 • ఖమ్మం, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 222116 • రాజమండ్రి, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 2438421, 2477222 • కాకినాడ, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 2355500, 2355400 • మచిలీపట్నం, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 229898 • ఒంగోలు, రెసిడెన్షియల్ బాలురకు మరియు డేస్కాలర్స్ బాలబాలికలకు: ఫోన్స్ : 233478, 221398, 261628 • తెనాలి, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 231606 • శ్రీకాకుళం, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 221126, 221136 • అమలాపురం, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 230767, 232505 • చిత్తూరు, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 236497, 232755 • అనంతపురం, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్ : 270788 • నెల్లూరు, డేస్కాలర్స్ బాల బాలికలకు: ఫోన్స్ : 2340935, 2347525 సెంట్రల్ ఆఫీస్ సెల్ నెంబర్లు: బాలికలకు: 98481 72900, 98481 72902 - బాలురకు : 98485 31531 ప్రత్యేక I.I.T(JEE) శిక్షణ కేంద్రాలు: • కోట(రాజస్థాన్) • చండీగఢ్ (పంజాబ్ & హర్యానా)

ఈ వేసవి గడిచేదెట్లా?

ఎండలు మండిపోతున్నాయని మాట సామెతగా అనడం మనకలవాటు. కాని అది ఇప్పుడు నిజమై కూర్చుంది. ఎండలు నిజంగానే మండిపోతున్నాయి. భగభగ మంటున్నాయి. నిప్పులు చెరుగుతున్నాయి. నిప్పుల కొలిమివలె సెగలు కక్కుతున్నాయి. సూర్యుడికి పిచ్చి పట్టిందో లేక భూగోళంపై పగపట్టాడో అర్థంకావడం లేదు. తన ప్రతాపంతో సకల ప్రాణులను అల్లాడించేస్తున్నాడు. ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాడు.

గత వారం రోజుల నుంచి ఆంధ్ర రాష్ట్రం పరిస్థితి చూస్తుంటే భయమేస్తుంది. వాతావరణానికి ఏమైంది, ఏమి కాబోతున్నది అర్థంకాక ఆందోళన కలుగుతున్నది. ఎన్నో వేసవులు చూశాం కాని, ఇంతగా మండే వేసవిని అనుభవించి ఎరుగము. మున్నాట అరవై రోజులూ నిండుగా పారే కాలువలతో, పచ్చటి పైర్లతో, దట్టమైన పండ్ల తోటలతో కళకళలాడే పశ్చిమ గోదావరి జిల్లాలలో రాజస్థాన్ ఎడారిని తలపించే ఉష్ణో గ్రత నెలకొనడం నిజంగా ఆశ్చర్య కరం; ఆందోళనకరం. బొగ్గు గనులు, రాళ్లు రప్పలతో నిండి వుండే రామగుండం ప్రాంతం చివరకు రాష్ట్రంలోకే అత్యంత వేడిమి ప్రదేశంగా వుండేది. ఇప్పుడు రాజమండ్రి, కొవ్వూరు వంటి డెల్టా ప్రాంతాలు దాన్ని మించి పోయాయి. ఈ రెండు టౌన్‌లలో 50డిగ్రీల సెంటి గ్రేడ్ టెంపరేచర్ నమోదు అవుతున్నది. గతంలో ఎప్పుడూ ఇట్లా జరిగినట్లు దాఖలా లేదు. ఒక్క విశాఖను మినహాయిస్తే తతిమా కోస్తా జిల్లాలన్నింటిదీ అదే పరిస్థితి. కొన్ని వందల మంది వడ దెబ్బకు గురౌతున్నారు. సరైన ఇంటి వసతి, తిండి లేని బీదా బిక్కి ముదుసలులు అగ్ని గుండంలో పడిన శలభాల్లా మాడిపోతున్నారు. వేలాదిమంది శిశువులు, చిన్నపిల్లలు విరోచనాలు, జ్వరం వంటి లక్షణాలతో శోష తప్పి పడిపోతున్నారు. ఆ ఎండ, ఆ వేడి, ఆ వడగాడ్పు తట్టుకోవడం సంపూర్ణ ఆరోగ్యవంతులకే అలవి కావడం లేదు. పొద్దస్తమానం ఎండలో పనిచేయక తప్పని కూలినాలి జనం పరిస్థితి హృదయ విదారకంగా వుంది. పగలంతా ఎర్రటి ఎండలో నిల బడి శారీరక కష్టం చేయవలసి రావడం కంటే శిక్ష వేరొకటి వుండదు. శాపగ్రస్త జీవితాలు వారివి. పని చేయకుంటే పస్తులు పడుకోవాలి కాబట్టి ఎంతటి కఠిన పరిస్థితులైనా ఓర్చుకోక తప్పదు. పెరిగే నాగరికత, జరిగే అభివృద్ధి, ప్రభుత్వాల పథకాలు వంటివేవీ వారి జీవితాలకు కాసింత స్వాంతన సైతం కల్పించలేక పోవడం దుర దృష్టకరం.

వాతావరణంలో ఒక్కసారిగా ఇంతటి విస్తృతమైన మార్పు రావడానికి కారణమేమిటి? ఇది సహజసిద్ధంగా జరుగుతున్నదా లేక ఏవైనా కృత్రిమ, మానవకల్పిత పరిణామాల వలన ప్రభావితమౌతున్నదా? భూగర్భ జలాల దుర్వినియోగం, అడవుల నరికివేత, వ్యవసాయంలో వస్తున్న మార్పులు, జల, వాయు కాలుష్యాలు, పరి శ్రమల వ్యర్థ పదార్థాలు, వాహ నాల సంఖ్య వంటి అంశాల ప్రభావం వాతావరణ మార్పులపై ఏ మేరకు వుంది? - అన్న పరిశీలన జరపడం చాలా అవసరం ఓజోన్ పొర చిరుగుదల, గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ వంటి పదాలు తరచు వింటుంటాము. అవేమైనా మన వాతావరణాన్ని ప్రభావితం చేస్తు న్నది కూడా శాస్త్రీయంగా పరిశీలించడం మంచిది. మానవ కల్పితాలు, లేదా తప్పిదాల వల్ల ఎండలు ఇంతగా మండి పోతుంటే మాత్రం సత్వర నివారణ చర్యలు చేపట్టక తప్పదు. ఏటా ఒకటి, రెండు డిగ్రీల ఉష్ణోగ్రత పెరుగుతూ పోతే అది మనుషుల ఆరోగ్యంపైన, నడవడికపైన, మానసిక పరిస్థితిపైన తీవ్రమైన దుష్ప్రభావాలకు దారి తీస్తుంది. ప్రకృతిసిద్ధంగా, సహజంగా వచ్చే మార్పులనైతే మనం ఏమి చేయలేము. కాని మన తప్పులే కారణమైతే మాత్రం సరిదిద్దుకోవడం తప్పనిసరి కదా? రాష్ట్ర ప్రభుత్వము, శాస్త్ర పరిశోధనా సంస్థలు దీనిపై దృష్టిపెట్టి కారణాల న్వేషించాలి.

జమీన్‌రైతు

22-5-1953

పేజీలు : 12 వెల : 0-2-0

వడదెబ్బకు 10మంది పిల్లల మృతి

నెల్లూరు జిల్లా కనిగిరి టవున్‌లో ఎండలు తీవ్రమై, గతవారం రోజులలో పది మంది పిల్లలు మరణించారు. త్రాగునీటి కటకటగా వుంది. దొరువులో నీళ్లు అడుక్కుపొయ్యాయి. అందులో ఒక గాడిదపడి చచ్చింది. ఆడవాళ్లు రెండు, మూడు మైళ్లుపోయి నీళ్లు తెచ్చుకొంటున్నారు. గత సంవత్సరం యిలాంటి పరిస్థితినే భారతీ దేవిగారు, జమీన్‌రైతు సంపాదకుడు స్వయంగా చూచారు. పంచాయతీ బోర్డు, ప్రభుత్వం గూడా తక్షణం మాకు సహాయపడవలె.

-మాకినేని కొండయ్య

అగ్నిప్రమాద సమయంలో దొంగతనాలు

గతవారంలో నెల్లూరులో జరిగిన అగ్నిప్రమాద సందర్భంలో, ఒకవైపు ఇళ్లు కాలి నిరుపేదలు విలపిస్తుంటే, మరోవైపు ఆ ఇళ్లలో దొరికిన వస్తువులు దొంగలించుకొని పోతుండిన విపరీత దృశ్యాలు కానవచ్చాయి. ఈ సందర్భంలో 13తేది సంతపేటలో ఆరవ అంథోనిని, ఆ రోజే కామాటి వీధిలో పొట్లపూడి జోసెఫ్‌ను అరెస్టుచేశారు.

రంగనాయకులపేటలో 14తేది అగ్నిప్రమాదం సంభవించినప్పుడు కపాడి పాళెమునకు చెందిన ఐదు మంది అరెస్ట్ గావింపబడ్డారు.

50 ఏళ్ల క్రితం నాటి రైతు

నెల్లూరులో వరుసగా అగ్నిప్రమాదాలు

గడచిన వారం 12,13,14,15తేదీలలో నెల్లూరు పట్టణంలో పలు ప్రాంతాలు ఘోరమైన అగ్నిప్రమాదానికి గురయ్యాయి. ఆ నాలుగు రోజులలో 6చోట్ల గృహదహనాలు జరిగాయి. అవి (1) జెండావీధి (2) కామాటివీధి (3) తూకుమానుమిట్ట (4) మారుతీవారివీధి (5) రంగనాయకులపేట (6) పానగల్ రోడ్డు ఈ ప్రాంతాలన్నిటిలోను మొత్తం 235 యిండ్లు అగ్నిదేవుని ఆగ్రహానికి గురి అయ్యాయి. వీటిలో తగులబడిన వెంటనే రక్షణశక్తి ముందు జాగ్రత్త తీసుకోవడం ద్వారా 35పూరిండ్ల కప్పులు విప్పివేయబడ్డాయి. మిగతా 200 యిండ్లు నిప్పంటుకొని పూర్తిగా దగ్ధమయ్యాయి.

పై ప్రాంతాలలో జెండావీధి, తూకుమానుమిట్ట మాత్రం విపరీతమైన నష్టాలకు గురి అయ్యాయి. జెండావీధికి సంబంధించిన అగ్నిప్రమాద వివరాలు గత సంచికలోనే ఇచ్చాం. తూకుమానుమిట్టలో 13తేది మధ్యాహ్నం 3గంటలకు 100ఇళ్లకు పైగా తగులబడ్డాయి. ఈ ఇండ్లకు ప్రక్కనే మునిసిపాలిటి వారి చెత్తదిబ్బ యొకటి అంతకు ముందు రోజునుండి నిప్పంటుకొని కాలుతూయుండినదట. దానిని చల్లార్చవలసినదిగా మునిసిపల్ పనివారలను యిరుగు, పొరుగువారు కోరారట. కాని వారు వినిపించుకోలేదట. గాలి తీవ్రతకు నిప్పుకణికలు వచ్చి ప్రక్కన యుండిన పూరిండ్లపై బడి సుమారు 80 ఇండ్లకుపైగా తగులబడ్డాయి. వానిలో పూర్తిగా రెండు పెంకుటిండ్లు, ఒక మిద్దె ఇల్లు సగం కాలిపోయాయి. ఒక రెండె

తరువాయి 12పేజీలో

జనవాణి

రైలు ప్రమాదాలకు అంతులేదా?

మన దేశ రైల్వే వ్యవస్థ ప్రమాదాలకు నిలయంగా మారిపోయింది. ప్రతి వారం ఎక్కడో ఓ చోట ప్రమాదం జరగని సందర్భం లేదు. ముంబాయి నుంచి అమృతసర్ వెళ్తున్న ఫ్రాంటియర్ మెయిల్‌లో 15తేది బోగీలు తగులబడి 40 మంది అమాయక ప్రయాణీకులు సజీవ దహనమయ్యారు. బోగీల్లో రేగిన మంటలు గమనించిన ప్రయాణీకులు చైన్ లాగినా ప్రయోజనం లేకుండాపోయింది. కన్నతల్లులు తప్పించుకొనే మార్గంలేక వారి చేతుల్లోని పసిబిడ్డల్ని కిటికీల గుండా బయటకు విసిరివేయడం ప్రమాద తీవ్రతను తెలియజేస్తుంది. మన దేశ రైల్వే భద్రతా వ్యవస్థ వైఫల్యానికి నిలువుటద్దం ఈ రైలు ప్రమాదం. రైలుబోగీల్లో ఏదైనా ప్రమాదం జరిగితే డ్రైవరు, గార్డులకు తెలిసే వ్యవస్థ లేకపోవడం ఘోరం. రైల్వే మంత్రి నితీష్‌కుమార్ రైల్వే ప్రయాణీకుల భద్రతకు 17వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ప్రకటించారు. దీన్ని ఖర్చుపెట్టి తీసుకొంటున్న చర్యలేమిటో అర్థంకావడం లేదు. రైళ్లలో అగ్నిప్రమాదాలను అరికట్టే రక్షణ వ్యవస్థను తక్షణం ఏర్పాటుచేయాలి.

నెల్లూరు సోలా జానకిదేవి

ధృతరాష్ట్ర కౌగిలికి అందకూడదు

1949,65,72లో జరిగిన యుద్ధాలతో పాటు ఇటీవల జరిగిన కార్గిల్ యుద్ధంలోనూ, మనదేశం చేతిలో పాకిస్తాన్ చావుదెబ్బ తిన్నది. లాహోర్ బస్సు యాత్ర, ఆగ్రా చర్చలు విఫలమయ్యాయి. అమెరికా సలహా మీద కాబోలు ఈ మధ్య పాకిస్తాన్ శాంతి మంత్రాలు వల్లెవేస్తున్నది. ఇరుదేశాలూ మళ్లీ రాయబారులను నియమించుకొన్నాయి. విమాన సర్వీసులు నడవబోతున్నాయి. కాశ్మీర్‌లో తీవ్రవాదుల స్థావరాలు ధ్వంసం చేస్తానని ముషారఫ్ ప్రకటించాడని, అమెరికన్ విదేశాంగ సహాయమంత్రి ఢిల్లీ వచ్చి చెప్పి వెళ్లాడు. నిజంగానే పాక్ పాలకులు ప్రచ్ఛన్న యుద్ధం ఆపి, తీవ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం మాని, కాశ్మీర్ రక్తపాతాన్ని నిలువరించి భారత్‌తో మనః స్ఫూర్తిగా స్నేహంచేస్తే అంతకంటె కావలసింది మరేదీ వుండదు. కాని పాకిస్తాన్ పాలకులు, సైనికాధికారులు నక్కజిత్తులు ప్రదర్శించడంలో మహా ఘటికులు. శాంతి చర్చలమాటున మళ్లీ తీవ్రవాదులను భారతదేశం పంపే తంత్రాలు పన్నుతారేమో జాగ్రత్తగా చూస్తుండాలి. పొరపాటున కూడా మనం ధృతరాష్ట్ర కౌగిలికి అందకూడదు.

నెల్లూరు వాస్తు రామచంద్ర

ఓటర్ల గుర్తింపు కార్డుల గందరగోళం

కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ఓటర్లకు గుర్తింపు కార్డులిచ్చే కార్యక్రమాన్ని గందరగోళంగా చేపట్టింది. ముందస్తు ప్రచారం లేదు. గ్రామాల్లో దండోరా కూడా వేయించలేదు. హడావుడిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఫోటోలు తీయించుకొన్నవారి పేర్లు ఫోటోలు మారిపోయాయి. కొందరి అడ్రసులు గల్లంతయ్యాయి. కాబట్టి విస్తృత ప్రచారంతో జిల్లా కలెక్టర్ మరోసారి ఈ కార్యక్రమాన్ని చేపడితే బాగుంటుంది.

విద్యానగర్ ఎ.ఎస్. రావు

దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం

రాష్ట్రంలో కోట్లాది రూపాయల ఆస్తులు కల్గిన ఎన్నో దేవాదాయ, ధర్మాదాయ సంస్థలలో గత పదేళ్లుగా ట్రస్టు బోర్డులనేవి లేకుండా పర్సన్ ఇన్‌ఛార్జీల పాలన సాగుతున్నది. దేవుడి సొత్తును పర్సన్.ఇన్‌ఛార్జీలు వుత్రవుడియంగా స్వాహా చేస్తున్నారు. దేవాలయాల ఆస్తులు దురాక్రమణదారులు ఆక్రమించి, అమ్ముకొని కోట్లాది రూపాయలు సంపాదించారు. దేవాదాయశాఖా మంత్రి దండు

తరువాయి 12పేజీలో

అడ్మిషన్లు జరుగుచున్నవి
నిర్ధారణమైన ఫీజులతో, నిర్ధారణమైన విద్యాప్రమాణ ఆశక్తి చేసుకొని, అభివృద్ధిచెందిన మార్కులు తెచ్చుకొనిరండి మా శ్రీ నేతాజీ (MSR) పైలట్ హైస్కూల్ ప్రత్యేకత
యస్.యస్.సి. 2003 నందు 500 మార్కులుపైన సాధించిన మా విద్యార్థులు 34 మంది.
స్కూల్ 1st Rank - 552 స్కూల్ 2nd Rank - 549
అడ్మిషన్ టెస్ట్: ప్రతి రోజు ఉ॥9గం॥ల నుండి మ॥ 12గంటల వరకు జరుగును.
గమనిక: ఎల్.కె.జి. నుండి 10వ తరగతి (E.M.&T.M.) వరకు ఉన్న అన్ని ఎంట్రన్స్‌లకు (అనగా AP గురుకుల, నవోదయ, కోరుకొండ, APRJC మరియు పాలిటెక్నిక్ మొదలగు వాటికి) ఉత్తమ శిక్షణనిస్తున్న ప్రముఖ విద్యాసంస్థ.
హాస్టల్ వసతి కలదు. బస్సు సౌకర్యం కలదు.
శ్రీ నేతాజీ MSR పైలట్ హైస్కూల్
విజయమహల్ ఎదురుగా, నెల్లూరు - 524 001. ఫోన్స్: 2329470, 2328824

నెల్లూరు సంగతులు

మాకు ఏ పాపం తెలియదు

నెల్లూరు మునిసిపాలిటీలో గుట్టు చప్పుడు కాకుండా అవినీతి కథ నడిపి, 30లక్షల కమీషన్ దొరకబుచ్చుకొని ప్రయత్నం చేసిన 'ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్ కంట్రోలింగ్ సిస్టం' కుంభకోణం

ఆటోమేటిక్ అవినీతిపై అనురాధ - కమీషనర్ మల్లగుల్లాలు

నుంచి బయటపడను ఛేర్మన్, కమీషనర్ నానా తంటాలు పడుతున్నారు. ఈ కుంభకోణాన్ని 'జమిన్‌రైతు' గతవారం బయటపెట్టింది. దానిపై ఎమ్మెల్యే అనం వివేకానందరెడ్డి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి విమర్శలు సంధించారు. 80రూపాయలు పెట్టి బల్బు కొనడానికి గతి లేని మునిసిపాలిటీ 80లక్షలు ధారపోసి పనిచేయని స్విచ్‌లు కొనడం ఏమిటని మండిపడ్డారు. కమీషన్లు ఆశించే ఈ దాటుమాటు వ్యవహారానికి పాల్పడ్డారని, ఈ వ్యవహారమై రాష్ట్ర ముఖ్యమంత్రికి, లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు ఎమ్మెల్యే. మునిసిపాలిటీలో ఎన్ఎస్‌డిపి పైపులు, బూడిద సిమెంటు రోడ్లు వంటి కుంభకోణం వ్యవహారంలో ఇప్పటి వరకు చర్యలు లేకపోవడాన్ని ఆక్షేపించారు.

ఇది ఇలా వుంటగా 'ఆటోమాటిక్ స్ట్రీట్ లైట్స్ కంట్రోలింగ్ సిస్టం' ఆర్డరు

తొరవ 13పేజీలో



రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు ఇందిరాభవన్‌లో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి, జడ్పీ ఛేర్మన్ చెంచలబాబు, మునిసిపల్ వైస్ ఛేర్మన్ నందానిబాష తదితర కాంగ్రెస్ నాయక దళం.

నిప్పుల కుంపటిలో నెల్లూరు

ఆదివారం నుంచి విపరీతంగా కాస్తున్న ఎండలకు నెల్లూరు నిప్పుల కొలిమిలా భుగభుగ మండిపోతున్నది. మండే ఎండలకు తట్టుకోలేక ఆరు మంది

అల్లాడుతున్న జనం

వృద్ధులు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది పిల్లలు జ్వరంతో ఆస్పత్రుల పాలవుతున్నారు. ఆదివారం 110 ఫారెన్ హీట్ డిగ్రీలు, సోమవారం, మంగళవారాలలో 113డిగ్రీలు, బుధవారం 115 డిగ్రీల ఎండ నమోదయ్యింది. ఎండకు తోడు పడమర గాలులు వీస్తుండడంతో పరిస్థితి దారుణంగా తయారయ్యింది. పట్టణంలోని పొదలకూరు రోడ్డులో జానకమ్మ (65), మైపాడు గేట్ సెంటర్‌లో నజీర్‌బాషా, వెంగళరావునగర్‌లో రాజయ్య (70), బాలాజీనగర్‌లో శివయ్య (70), పప్పులవీధిలో మరో వృద్ధురాలు వడదెబ్బకు ప్రాణాలు కోల్పోయారు. గత వారం వరకు 36డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు నమోదైన ఎండ ఒక్కసారిగా 46 డిగ్రీలవ్వడంతో పెద్దలు, పిల్లలు

తొరవ 13పేజీలో

సెవెన్త్‌లో అక్ర"మార్కులు"

ఏడవ తరగతి పరీక్షా పత్రాలు దిద్దే కార్యక్రమంలో అవినీతి, అక్రమాలు ఒక ఆనవాయితీగా మారిపోయాయి. తమ బండారం బయటపడకుండా వుండేందుకు డిఇఓ, ఆయన కార్యాలయ సిబ్బంది ర్యాంకులు, ఎక్కువ మార్కులు తెచ్చుకొన్న వారి వివరాలను బయటపెట్టలేదు. ఫలితాలు ప్రకటిస్తూ జిల్లాలో ఏ స్కూల్ విద్యార్థి మొదటి ర్యాంకు సాధించాడో తనకు తెలియదని డిఇఓ పచ్చి అబద్ధం చెప్పారు. సహజంగా ఫలితాలు తెలియగానే పత్రికలు, టివీల్లో విశేష ప్రచారం చేసుకొనే విద్యా సంస్థలు ఈ యేడాది మౌనంగా వుండడానికి జరిగిన అవకతవకలు బయటపడకుండా కప్పి పెట్టడమే కారణమని చెప్తున్నారు. ఈ ఏడాది జరిగిన ఏడవ తరగతి పబ్లిక్ పరీక్షల పేపర్లు దిద్దే కార్యక్రమం నెల్లూరులోని సెంట్‌పీటర్స్ హైస్కూల్‌లో జరిగింది. స్పాట్ వాల్యూయేషన్‌కు వచ్చే అయ్యవార్లకు డ్యూటీ ఆర్డర్లను డిఇఓ కార్యాలయంలోని గుమస్తాలిస్తారు. కాని ఈసారి డిఇఓ పర్సనల్ అసిస్టెండర్ వంటి వెంకటయ్య ఆ కార్యక్రమం నిర్వహించాడట. వెంకటయ్యకు డిఇఓ దగ్గర వుండే పలుకుబడో, ఆయన స్పాట్ వాల్యూయేషన్ సెంటర్‌లో నెరపిన మంత్రాంగమో తెలియదు కాని, ఆయన కుమార్తె భార్గవి 600 మార్కులకుగాను 574 మార్కులు సాధించి జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించింది. నెల్లూరు పట్టణంలోని కొండాయపాళెం గేటు దగ్గరున్న శాంతినికేతన్ స్కూల్‌లో చదివే భార్గవి సగటు విద్యార్థిని. గతంలో ఎప్పుడూ స్కూల్ ఫస్ట్ రాని భార్గవి ఏకంగా జిల్లా ఫస్ట్ రావడం అందరికీ ఆశ్చర్యమనిపిస్తోంది. ఇదే స్కూల్‌లో చదివే మరో బాలుడికి కూడా 561మార్కులొచ్చాయి. ఈ బాలుడి తండ్రి గోపాలయ్య కూడా డిఇఓ ఆఫీసు వుద్యోగి కావడం విశేషం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యాశాఖలో ఉద్యోగ

తొరవ 13పేజీలో

సంస్మరణ



మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు బంధు జనప్రియులు, సమతావాది

పూండ్ల వెంచమరెడ్డి గారు

పరమపదించి 27.5.2003తేదికి పదిహేను సంవత్సరాలు నిండుతాయి.

ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ...

భార్య : పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు

డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి

పూండ్ల వెంకురెడ్డి

కోడళ్లు

పూండ్ల దేవసేన, పూండ్ల అరుణ

మనుమలు... మనుమరాండ్రు

సరిత, సతీష్, వినీల, షాలిని

అధ్వాన్న 'అతిథి' గృహాలు


నెల్లూరు పట్టణంలోని అందమైన ప్రభుత్వ గెస్ట్‌హౌస్‌లలో సోమశిల అతిథి గృహం ఒకటి. కాని అదిప్పుడు భూత్ బంగ్లాను తలపింప జేస్తోంది. కరెంట్ లేదు; ఫోను సౌకర్యం కట్ అయ్యింది; ఏసిలు చెడిపోయాయి. రూముల్లోని మంచాలు, పరుపులు చెదలుపట్టి పోతున్నాయి. వెరసి అదొక భూతాళ గృహం

కరెంట్, టెలిఫోన్ కట్

వలె మారిపోయింది. నెల్లూరుకు వుండేది రెండే రెండు ప్రభుత్వ అతిథి గృహాలు. వాటిలో సోమశిల అందమైనది. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు బస చేసిన చరిత్ర సోమశిల అతిథి గృహానికి వుంది. సోమశిల ప్రాజెక్ట్ అధికారులు దీని నిర్వహణ బాధ్యతలు చూడాలి. కాని వారికి దానిపై సీతకన్ను;ఏడువేల రూపాయల విద్యుత్ బిల్లు, 15వేల రూపాయల టెలిఫోన్ బిల్లు చెల్లించను సోమశిల ప్రాజెక్ట్ అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో రెండు కనెక్షన్లు కట్ చేశారు. ఇంతలోనే ఆరుగదుల్లోని ఏసి మిషన్లు, కూలర్లు రిపేరు వచ్చాయి. జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వాస్తు రీత్యా తనకు ఆర్‌అండ్‌బి అతిథి గృహం కలసి వస్తుందని అక్కడే బస చేస్తుండడంతో ఈ గెస్ట్‌హౌస్‌ను పట్టించుకొనే వారే లేకుండా పోయారు. ఇక్కడ పని చేసే సిబ్బందికి పని లేకుండా 30వేల రూపాయలు జీతంగా ఇస్తున్నారు. దీంతో బయట నుంచి వచ్చిన పలువురు ప్రభుత్వాధికారులు హోటళ్లలో బస చేస్తున్నారు. ఎవరో ఒక వివిఐపి నెల్లూరు పర్యటనకు వస్తే తప్ప ప్రత్యేక నిధులు వెచ్చించి సోమశిల గెస్ట్‌హౌస్‌కు మోక్షం కల్గేటట్లు లేదు.



నెల్లూరు వెంగళరావునగర్‌లో లయన్స్ క్లబ్, వసంతలక్ష్మి, ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసిన ఉచిత టీకాల శిబిరంలో జ్యోతి వెలిగిస్తున్న చిన్నపిల్లల డాక్టర్ రవి, నిల్చున్న వారిలో కౌన్సిలర్ శివకుమార్, ఛైర్మన్ అనురాధ, వసంతలక్ష్మి, తంగుటూరి రామకృష్ణ, అమృతవల్లిలను చూడవచ్చు.



నెల్లూరు విఆర్ కళాశాలలో జరిగిన టి.టి.సి పరీక్ష తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అనంతరాము.

ఇరిగేషన్‌పై మంత్రి ఇరిటేషన్

కృష్ణపట్నం కాలువ నెల్లూరు పట్టణంలో దురాక్రమణలకు గురి కావడంపై సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులను తీవ్ర స్థాయిలో మందలించారు. ఆదివారం హరనాథపురం వద్ద కృష్ణపట్నం కాలువపై స్లాబులు వేసి నిర్మాణాలు చేసి వుండడం చూసిన మంత్రి ఆగ్రహం కట్టలు తెంచుకొన్నది. ఇఇ రామకృష్ణారెడ్డి, డి.ఇ. రవీంద్రారెడ్డిలను ఉద్దేశించి ఈ కాల్వ దురాక్రమణలతో పూడుక పోతోంది. ఈ విషయం మీరెప్పుడైనా వెళ్లి పరిశీలించారా? స్లాబులు వేసినా మీకు పట్టదా? ప్రభుత్వ జీతాలు తీసుకొంటూ ఇలా వుంటే ఎలా అని చీవాట్లుపెట్టారు. కృష్ణపట్నం కాల్వ క్రింద 15వేల ఎకరాలు, గుండ్లపాలెం కాల్వ క్రింద మరో 1500 ఎకరాలు సాగు కావాలి. కాలువ గట్టుపై వున్న నివాసితులు, ఆక్రమణలపై ఎన్యుమరేషన్ చేయమన్నారు. అదే విధంగా కాలువకు ఇరువైపులా గోడలు కట్టి, పూడిక మట్టిని తీసివేసేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయమన్నారు.

కృష్ణపట్నం కాలువపై దురాక్రమణ ఒక్కసారిగా మంత్రిగారికి అంత కోపం ఎందుకు వచ్చినట్లు? అది ఆ కాలువపై ప్రేమా? లేక కొత్తగా వచ్చిన ఎస్ఇ త్రిపురేశ్వరరావు తన ప్రతాపం రుచి చూపడం కోసం వేసిన స్టంటా?

పెద్దవాళ్ల విషయాలు మనకెందుకులెండి!

JAGAN'S
DEGREE COLLEGE
IInd lane, Ramalinga Puram, NELLORE, Ph: 2343416

COURSES OFFERED

B.Sc :
a. Maths, Electronics, Computer Science
b. Maths, Statistics, Computer Science
c. Maths, Physics, Chemistry *
d. Micro Biology, Chemistry, Medical Lab Technology *
e. Bio-Chemistry, Chemistry, Micro Biology *
B.Com., Computer Applications.
B.B.M : Bachelor of Bussiness Management.
* Subject to the approval of S.V. University, Tirupati

INTEGRATED PROGRAMME

1. డిగ్రీతోపాటు M.B.A / M.C.A (జాతీయ / రాష్ట్రస్థాయి) ఎంట్రన్స్‌లకు జగన్స్ కోచింగ్ సెంటర్ ద్వారా ప్రత్యేక శిక్షణ.
2. B.Com / B.B.M విద్యార్థులకు డిగ్రీతోపాటు ఈ సంవత్సరమునుండి C.A/I.C.W.A.I ఫౌండేషన్ కోర్సులకు ప్రత్యేక శిక్షణ.
3. ఆడియో మరియు వీడియో ద్వారా ఇంగ్లీష్ లాంగ్వేజినందు ప్రత్యేక శిక్షణ.

నీటిపారుదలకు నిధులు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పునర్‌నిర్మాణ పథకం క్రింద నీటిపారుదల విభాగంలో కనీస పునరావాస పనులు చేపట్టేందుకు కోటి 55లక్షల రూపాయల నిధులు విడుదలైనట్లు సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. 17తేది ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఇరిగేషన్ అధికార్లతో సమీక్షా సమావేశం జరిపారాయన. మంజూరైన వాటిలో ప్రాజెక్ట్ కమిటీల ద్వారా 15పనులకు 52లక్షలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల ద్వారా 19పనులకు 42లక్షలు, నీటి వినియోగదార్ల సంఘాల ద్వారా 21పనులకు 61లక్షలు

మంత్రి వెల్లడి

ఇస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్ఇ త్రిపురేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామకృష్ణారెడ్డిలకు మంత్రి సూచించారు.

వసంతలక్ష్మి ఉచిత టీకాలు

లయన్స్ క్లబ్ ఆఫ్ నెల్లూరు, వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ అండ్ రిసెర్చ్‌సెంటర్ సంయుక్త యాజమాన్యాన చిన్న పిల్లలకు అమ్మవారు, పొంగు, తట్టు రాకుండా ఉచిత టీకాలు వేసే శిబిరం 18తేది వెంగళరావునగర్‌లోని తాతయ్యబడిలో ఏర్పాటు చేశారు. శిబిరాన్ని మునిసిపల్ ఛైర్మన్ టి.అనురాధ ప్రారంభించి మాట్లాడారు. మురికివాడల్లోని ప్రజలకు వైద్యం అందుబాటులోకి

తరువ 13పేజీలో

అతిసాధారణ విద్యార్థులను ప్రతిభావంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయి ర్యాంకులను సాధిస్తున్న సంస్థ

SANTHANIKETHAN JUNIOR COLLEGE NELLORE

శాంతినికేతన్ జూనియర్ కాలేజి

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థ)

మిలటరి కాలని, కొండాయపాలెంగేటు, నెల్లూరు -4. ఫోన్: 2327373, 2313737

Groups : M.P.C., Bi.P.C., M.E.C & C.E.C. (TM & EM)

ఫలితాలలో కార్పోరేట్ స్థాయి ! ఫీజులలో అతి సాధారణ స్థాయి !!

మార్చి 2003 సీనియర్ ఇంటర్ పరీక్షలలో కార్పోరేట్ కళాశాలలకు ధీటైన ఫలితాలతో శాంతినికేతన్

970 M.P.C. N.SRIHARINATH H.No: 6179902 State 15th Rank

961 M.P.C. A. SURESH H.No: 6184513

961 M.P.C. V.SAI SUREKHA H.No: 6178554

922 Bi.P.C. K.SRI CINDHURI H.No: 6184230

EAMCET నందు 2310 నుండి 25160లోపు ర్యాంకులను 1st Attempt లో సాధించిన మా విద్యార్థులు 26 మంది.

శాంతినికేతన్‌లో INTER + EAMCET / AIEE + I YEAR ENGINEERING ఫీజు = కార్పోరేట్ కళాశాలలో INTER. డే స్కాలర్స్‌కు బస్సు సౌకర్యం కలదు, హాస్టలు వసతి కలదు.

వివరములకు సంప్రదించండి : M. MOSES డైరక్టర్

జిల్లా వార్తలు



రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు ఇందిరాభవన్‌లో యువజన కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో మాట్లాడుతున్న జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి. కూర్చున్నవారిలో కోటీశ్వరరెడ్డి, సందానిబాషా, వివేకానందరెడ్డి, సి.వి.శేషారెడ్డి, హరిబాబు, దేవకుమార్‌రెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి వున్నారు.

ఇవి బదిలీ రోగాలండీ

టీచర్ల కౌన్సిలింగ్‌లో చిత్రాలు

బదిలీల కోసం ప్రభుత్వోద్యోగులు లేనిపోని రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. బదిలీ కోసం తమకు క్యాన్సర్, కిడ్నీలు చెడిపోయాయని కొందరు ఉపాధ్యాయులు సమర్పించిన బోగస్ సర్టిఫికేట్స్‌ను చూస్తే ఉపాధ్యాయులు ఎంత నీచస్థితికి దిగజారిపోయారా అన్న సందేహం కలుగుతుంది. జూన్ 18 నుంచి 21 వరకు జిల్లాలో టీచర్ల బదిలీల కౌన్సిలింగ్ జరుగుతుంది. దీని కోసం జిల్లాలోని వివిధ మండలాలనుంచి ఉపాధ్యాయులు బదిలీలకు తమకు గల అర్హతలను, ఇబ్బందులను తెలుపుతూ డీఇఓ కార్యాలయానికి దరఖాస్తులు పంపారు. అందులో కొండాపురం నుంచి శ్రావణ్ కుమార్ అనే టీచరు తాను, తన భార్య క్యాన్సర్ వ్యాధిగ్రస్తులమని త్వరలో జరగబోయే కౌన్సిలింగ్‌లో తమకు మంచి పోస్టింగ్స్ ఇవ్వండని కోరారు. గతంలో దుత్తలూరులో పని చేస్తూ స్పౌస్ కోటా క్రింద కొండాపురం వచ్చారు. అక్కడ నుంచి ప్రస్తుతం డిప్యూటేషన్ మీద డీ.ఇ.ఓ. ఆఫీసు కంప్యూటర్ సెక్షన్‌లో పనిచేస్తున్నారు.

కొరవ 13పేజీలో

వనకన్యలా వేశ్యా చిలకలా?

కోడూరు ముత్యాల తోపు ప్రాంతంలో వనకన్య రిసార్ట్స్‌లో గత కొద్ది రోజులుగా జరుగుతున్న హైక్లాస్ వ్యభిచారాన్ని పోలీసులు ఎట్టకేలకు బట్టబయలు చేశారు. ఒకటిన్నర సంవత్సరం క్రితం ప్రారంభమైన వనకన్య రిసార్ట్స్‌ను జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తన స్వహస్తాలతో ప్రారంభించారు. దీని నిర్వాహకుడు శౌరి చేసిన ప్రచార ఆర్భాటానికి కొన్నాళ్లు మాత్రమే ఈ రిసార్ట్స్ సరిగ్గా నడిచింది. గ్రామానికి దూరంగా వుండడం, సముద్రానికి దగ్గరగా వుండడంతో రిసార్ట్స్‌లో కొన్ని గుడిసెలు వేసి వాటికి ఎసి పెట్టి సుదూర ప్రాంతాల నుంచి యువతులను రప్పించి వ్యభిచార వ్యాపారం ఆరంభించారు. ఆరు గంటలైతే చాలు నెల్లూరు నుంచి బడా వ్యాపారస్తులు, పెద్ద పెద్ద రొయ్యల వ్యాపారులు, రాజకీయ నాయకులు రాసలీలలకు అంతులేకుండా ఉండేది. పేకాట కూడా జోరుగా సాగుతుండేది. తోటపల్లిగూడూరు పోలీసులకు మామూళ్లు ఇవ్వడంతో వాళ్లు ఈ విషయాలేవీ పట్టించుకొనే వారు కాదు. వారం రోజుల క్రిందట గ్రామస్తులు కొందరు ఈ వ్యవహారాన్ని

కొరవ 13పేజీలో


లంచాల శిలువపై శీలం

ఇందుకూరుపేట పోలీసులు శీలానికి వెలకడుతున్నారు. అత్యాచార కేసుల్లో నిందితులపై చట్టపరంగా చర్య తీసుకొని, బాధితుల్ని శిక్షించాల్సింది పోయి, లంచాలకు కక్కుర్తిపడి, రాజీలు, రాయబేరాలు చేస్తున్నారట.

పొట్టకూటి కోసం శ్రీకాకుళం నుంచి ఇందుకూరుపేట మండల పరిధిలోని కొమరిక గ్రామానికి వచ్చిన 18ఏళ్ల గిరిజన యువతిపై కామాంధుడొకడు ఇటీవల అత్యాచారం జరిపాడు. అవమానం భరించలేక ఆ యువతి విషం తాగి ఆత్మహత్యాయత్నం చేసుకొంది. నెల్లూరు పెద్దాస్పత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్న ఈ యువతి మానానికి ఇందుకూరుపేట పోలీసులు 20వేలు రేటు నిర్ణయించి కేసు రాజీ చేసుకోమంటున్నారట. కరువుతో పనులు లేక శ్రీకాకుళం నుంచి నెల్లూరు వచ్చిన ఈ యువతి ఇక్కడా పనులు లేక 20రోజుల క్రితం కొమరిక వెళ్లింది ఆరోగ్యం బాగోలేక ఒకరోజు ఇంట్లోవున్న ఈ యువతిపై కొమరికకు చెందిన చేవూరు రమేష్ అనే వ్యక్తి అత్యాచారం చేశాడు. పరాయి ప్రాంతం నుంచి పొట్టకూటికోసం వచ్చిన వలసజీవులు కావడంవల్ల ముందు ఈ విషయాన్ని గ్రామపెద్దలకు చెప్పారు. గ్రామపెద్దలు పట్టించుకోలేదు. పోలీస్ కేసు ఉపసంహరించుకొంటే 20వేలు ఇప్పిస్తాం. కేసు రాజీచేసుకొని శ్రీకాకుళం వెళ్లిపొమ్మని బెదిరిస్తున్నట్లు ఈ యువతి పెద్దాస్పత్రిలో 'జమీన్‌రైతు' విలేకరికి చెప్పింది. న్యాయం చేయాల్సిన పోలీసులే మానానికి రేటు పెట్టి దాన్ని తీసుకొని

ఇదీ పోలీసు మార్కు రాజీ


కొరవ 8పేజీలో



శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జొన్నవాడ గ్రామం - బుచ్చిరెడ్డిపాళెం మండలం, నెల్లూరు జిల్లా. ఫోన్: 08622 - 273595

21.5.2003తేది నుండి 31.5.2003 వరకు బ్రహ్మోత్సవములు



భీమల రమేష్‌బాబు

పావన పినాకినీ నదీ తీరాన వెలసియున్న దివ్యక్షేత్రము జొన్నవాడ. ఈ పుణ్య క్షేత్రము త్రేతాయుగమున కశ్యపబ్రహ్మ యజ్ఞమొనరించిన కారణమున ఈ క్షేత్రమున యజ్ఞవాటికగా వ్యవహరించబడినది. కాలక్రమమున జొన్నవాడగా పేరొందినది. ఇట్టి క్షేత్రమున నెలవైయున్న శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి వారల దర్శించుకొని శ్రీ స్వామి అమ్మవారల కృపకు పాత్రులు కాగోరుచున్నాము.

దూర ప్రాంతముల నుండి దేవస్థానమునకు వచ్చు భక్తుల సౌకర్యార్థమై నిత్య అన్నదాన పథకము ప్రవేశపెట్టబడినది. సదరు పథకమునకు విరాళములు ఇచ్చు దాతలు క్రింది విధముగా పరిగణింపబడుదురు.

మహారాజపోషకులు	:	లక్ష రూపాయలు ఆపైన ఇచ్చువారు
రాజపోషకులు	:	రు.50,000/- ఆపైన ఇచ్చువారు
పోషకులు	:	రు.10,000/- ఆపైన ఇచ్చువారు
దాతలు	:	రు.1,116/- ఆపైన ఇచ్చువారు

గమనిక: సదరు పథకమునకు చెల్లించు విరాళములకు ఆదాయపన్ను చట్టం 1961 సెక్షన్ 80(జి) ప్రకారం ఆదాయ పన్ను నుండి మినహాయింపు సౌకర్యం కలదు.

ఉత్సవ కమిటి

భీమల రమేష్ బాబు, పిచ్చిపాల రాధాకృష్ణారెడ్డి
మెట్టు అమర్‌నాథ్‌రెడ్డి, కందికట్టు సుబ్రహ్మణ్యం
నాపా వెంకటేశ్వర్లు నాయుడు, పెండెం శేషయ్య,
గుమ్ము సుధాకర్ యాదవ్, బంకా సుధాకర్,
ఇప్పగుంట సుగుణమ్మ,

శ్రీ స్వభాను నామ సంవత్సర బ్రహ్మోత్సవములు 21-5-2003 నుండి 31-5-2003తేది వరకు వైభవముగా జరుగును.
27-5-2003తేది రావణసేవ, 28-5-2003తేది వెండి నందిసేవ, 29-5-2003తేది రథోత్సవం,
30-5-2003తేది ఉదయం కళ్యాణోత్సవం, రాత్రి తెప్పోత్సవం జరుగును.

రాజు కృష్ణమోహనరావు B.Sc సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి

నెల్లూరు వుప్పులు

విడుదలయింది

'చర'కు పోలీసు చెర మంత్రి సిఫార్సు?

చిన్నబజారు వ్యాపారులందరికీ 'చర' పేరు చెప్తేనే చిరచిర మంటుంది. ఆ బజారులో చిరు రౌడీ సామ్రాజ్యం నిర్వహించే తెలుగు ముష్కరుడతడు. అంగళ్లు బలవంతంగా ఖాళీ చేయించడం నుంచి, వ్యాపారులను బెదిరించడం వరకు అతడు సృష్టించని చీకాకు లేదని చెప్తారు. త్రీ టౌన్ ఎస్ఐగా రాంబాబు వున్నంతకాలం సైలెంట్‌గా వుండిపోయాడు; ఆయన బదలీ కాగానే ఐదేవల రెచ్చిపోతున్నాడట. గతవారంలో ఒక ఆటో డ్రైవరుపై దౌర్జన్యం చేశాడట. ఆ కేసు విచారణకు వచ్చిన ప్రస్తుత త్రీ టౌన్ ఎస్ఐ కొండారెడ్డిని అడ్డగించి, పైనపడి, చొక్కా చించేశాడట. పోలీసు ఎస్ఐని పదిమంది చూసేటట్లు కొడితే - ప్రక్కరోజు నుంచి వ్యాపారులు తనను చూసి హడలిపోతారన్నది అతడి ఆలోచన. అయితే ఎస్ఐ కొండారెడ్డి గారు తనపై దాడి చేసిన "చర"ను సినిమా స్టయిల్‌లో నడివీధిలో చావచితక కొట్టాడట.

ఇటువంటి రౌడీ చేష్టలు చేసే వారిని నియంత్రించడానికి రౌడీషీటు తెరవడం పోలీసులవాటు. దౌర్జన్యాలతో పాటు, సింగిల్ నెంబర్ లాటరీ వంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడుతున్న "చర"పై రౌడీషీటు తెరవడానికి పోలీసు సిద్ధపడింది. కాని మంత్రి చంద్రమోహన్ రెడ్డి అడ్డంపడి ఆ ఫైలు ఆపేశాడని చెప్తున్నారు.

రౌడీలకు కూడా సిఫార్సు లేమిటండి - మంత్రిగారూ!

అలజడి సృష్టించిన దొంగతనం

నెల్లూరు రామలింగాపురంలోని కాంట్రాక్టర్ రమణారెడ్డి ఇంట్లో మంగళవారం రాత్రి జరిగిన దొంగతనం పట్టణంలో అలజడి సృష్టించింది. 8-30 ప్రాంతంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు, తెలిసిన వారి ఇంటి కోసం వాకబు చేస్తున్నట్లు రమణారెడ్డి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ సమయంలో ఇంట్లో వున్న రమణారెడ్డి భార్య చందన, అమ్మ సుగుణ ఎవరని ప్రశ్నించే లోపలే కత్తులు బయటకు తీశారు. బీరువా తాళాలు ఇవ్వకుంటే చంపేస్తామని భయపెట్టినా ధైర్యంగా చందన వారిపై తిరగబడడంతో దుండగులు ఆమెను కత్తితో పొడిచారు. ఈ పెనుగులాటలో 14సవర్ల మేర మహిళల మెడల్లోని సరుడ్లు, ఉంగరాలు తీసుకొని దుండగులు పరారయ్యారు. నిత్యం జన సంచారం వుండే ప్రాంతంలో విచిత్ర రీతిలో జరిగిన దొంగతనానికి ఈ ప్రాంతీయులు హడలిపోయారు. సంఘటనా స్థలంలో దుండగుల వేలిముద్రలు కూడా దొరకలేదు.

నక్సలైట్లలో మార్పుకు యత్నం

గుంటూరు రేంజ్ పరిధిలో నక్సలైట్లను జన జీవన స్రవంతిలోకి తీసుకవచ్చేందుకు వారి కుటుంబ సభ్యులతో కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని విసూత్నంగా చేపట్టనున్నట్లు గుంటూరు రేంజ్ ఐజి పి.చంద్రశేఖరరెడ్డి చెప్పారు. 22తేది జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి, కారంపూడి, వినుకొండ, మాచర్లలతో పాటు ప్రకాశం జిల్లాలోని కొన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేపట్టబోతున్నామన్నారని ఐజి ఈ సమస్యను వెల్లడించారు. తెలిసీ తెలియని ఉద్రేకంతో నక్సలైట్లు పట్ల ఆకర్షింపబడ్డామని, సాధించేదేమీ లేదని లొంగిపోయిన నక్సలైట్లు చెబుతున్నారు. అనంతరం నెల్లూరు, నెల్లూరురూరల్, గూడూరు, కావలి డివిజన్ల వారీగా శాంతిభద్రతలపై ఐజి సమీక్ష జరిపారు.

ఇళ్లకు తాళం వేసి - చెట్ల కింద నివాసం

నెల్లూరు పట్టణ శివారు ప్రాంతాలైన శ్రామికనగర్, డ్రైవర్స్‌కాలనీ, టైలర్స్ కాలనీ, చంద్రబాబునగర్ వాసులు గ్రీష్మ తాపాన్ని తట్టుకోలేక పోతున్నారు. ప్రతి నిత్యం పది గంటల ప్రాంతంలో ఇళ్లకు తాళాలు వేసి, పొదలకూరు రోడ్డులోని చెట్ల క్రింద చేరుతున్నారు. ఎండ తగ్గాక ఇళ్లకు వెళ్తున్నారు.కొత్తగా ఏర్పడిన ఈ ప్రాంతాల్లో చెట్లు, చేమలు లేకుండా పోవడంవల్ల ఈ ప్రాంతం ఎడారిని తలపింపజేస్తూంది.

రాజీవ్‌గాంధీ వర్ధంతి

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 12వర్ధంతిని జిల్లా యువజన కాంగ్రెస్‌కమిటి 21తేది నెల్లూరు అంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరిపింది. రాజీవ్ చిత్రపటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సభ నిర్వహణానంతరం 300మంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, డిసిసి అధ్యక్షుడు సివిశేషారెడ్డి, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ సందానిబాషా, చేవూరు దేవకుమారరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమారరెడ్డి పలువురు మునిసిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదానం

రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు మునిసిపల్ 31వ వార్డు కౌన్సిలర్ పులిమి శైలజ, దండు వారివీధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు, మునిసిపల్ ఛైర్మన్ సందానిబాషా, పత్తి రవీంద్రబాబు పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకొన్న గిరిజన కళాయాత్ర

నెల్లూరులోని ఎసి స్టేడియంలో 22తేది రాత్రి జరిగిన గిరిజన కళాయాత్ర ప్రజలను ఆకట్టుకొంది. రాష్ట్ర పర్యాటకశాఖ అంతరించిపోతున్న కళలను బతికించే క్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఈ యాత్రలో పది జిల్లాలనుంచి 120మంది గిరిజన కళాకారులు వచ్చి పాల్గొన్నారు. వీరు ప్రదర్శించిన థింస్సా గుస్సాగి, పులర, చెంచు, కోయ, లంబాడా, గురవయ్యాలు, వీరణాట్యం, గరగలు, తప్పెట గుళ్లు బోలా నృత్యాలు ప్రజలను ఆద్యంతం ఆకట్టుకొన్నాయి. జిల్లా కలెక్టర్ అనంతరాము కూడా గిరిజనులతో అడుగులు కలిపి అందరిలో ఉత్సాహం నింపారు.

జీర్ణకోశ వ్యాధుల ఉచిత వైద్యశిబిరం

డాక్టర్ పి.మధుసూధనశాస్త్రి ధార్మిక ట్రస్ట్ నేతృత్వంలో ఉచిత జీర్ణకోశ వ్యాధుల శిబిరం 23తేది జరుగుతుంది. పొగతోటలోని మధుసూధన శాస్త్రి హాస్పిటల్‌లో ఏర్పాటయ్యే ఈ శిబిరంలో ఉచితంగా పరీక్షించి, 50శాతం రాయితీతో ఎండోస్కోపి, ఆపరేషన్లు చేస్తామంటున్నారు డాక్టర్ పి.ఏ. చంద్రశేఖర్.

శ్రీ సాయి విద్యానికేతన్ ఘనత

నెల్లూరు రామలింగాపురంలోని శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులు ఈయేడాది జరిగిన సెవెన్త్ క్లాస్ పరీక్షల్లో జిల్లాలోనే టాపర్లుగానిలిచారు. స్కూల్‌లో చదివిన టి.రమ్య(561), వి.లత(555), పి.మోతిర్‌మయి(554), డి.స్వాతి(549) మార్కులు సాధించారు. టెన్త్ ఫలితాల్లోనూ ఈ స్కూల్ విద్యార్థులు 554 మార్కులు సాధించి టాప్‌లో ఐదు, ఆరు ర్యాంకులు పొందారు.

శ్రీ చైతన్య సంస్థల పేరెంట్స్ మీట్

శ్రీ చైతన్య విద్యాసంస్థల బ్రాం

తొలి 8పేజీలో

మన్నన

మొదటి పేజీ కొరవ

న్నుల నుంచి విరాళాలు సేకరిస్తున్నారు. రత్నం కోచింగ్ సెంటర్ అధినేత రత్నం, టిఎంఆర్ రొయ్యల సామ్రాజ్యానికి యువ రాజు వీర రవిచంద్ర వంటి వదాన్యులు; రైస్‌మిల్ అసోసియేషన్, ఆయిల్‌మిల్ అసోసియేషన్ వంటి సంస్థల నుంచి ఎస్పీ గారి కార్యక్రమానికి సహాయం అందుతున్నది. పదిహేను రోజుల క్రితం ఉదయగిరి వచ్చిన ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు కొందరు పేదలకు వియ్యం అందజేసి, ఎస్పీ గారిని పొగడ్తలతో ముంచెత్తి వెళ్లారు. నాలుగు నెలల క్రితం ఇదే సిఎం, నెల్లూరు పోలీసు యంత్రాంగంపై చేసిన వ్యాఖ్యలు మననం చేసుకొంటే ఇప్పటి పొగడ్తల ప్రత్యేకత అర్థమవుతుంది. ఎవరో చేతవచ్చీ రాని అర్భకులు సర్వే పేరిట సమర్పించిన చిత్తు కాగితాన్ని చేత పట్టుకొని రాష్ట్రంలోని తతిమా జిల్లాలన్నింటిలోకి నెల్లూరు పోలీసు అవినీతి బురదలో కూరకపోయి వుందని వ్యాఖ్యానించాడు ముఖ్యమంత్రి. ఇప్పుడు నెల్లూరు పోలీసు రాష్ట్రమంతటికీ ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. తమ నాయకుడు పొగడగా లేనిది తానెందుకు తక్కువ తినాలని కాబోలు జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కూడా రాపూరు కార్యక్రమంలో ఎస్పీపై ప్రశంసల జడివాన కురిపించాడు.

పోలీసులకు అలవాటులేని పని - ఈ సహాయ కార్యక్రమం. రాజకీయ వాదులు, స్వచ్ఛంద సంస్థలు చేయవలసిన పని. తెలంగాణా జిల్లాలలో కమ్యూనిస్ట్ పార్టీలు గంజి కేంద్రాలు నడుపుతున్నాయి. కొంతమంది కాంగ్రెస్, తెలుగుదేశం ఎమ్మెల్యేలు తమ శక్తిమేర భోజనాలు పెడుతున్నారు. ఆ తరహాలో ఒక పోలీసు అధికారి చొరవ చూపడం నిజంగా విశేషమే. మామూలు పరిస్థితులలో అయితే - లాఠీలు త్రిప్పవలసిన వారు వియ్యం పంచడం తనకుమాలిన ధర్మంగా పరిగణన అయివుండేది. క్రింది స్థాయి పోలీసుకు దంతకాల పని అప్పచెప్తే - పేనుకు పెత్తనం ఇచ్చినట్లు వుండేది. కాని ఎస్పీ గారు ఈ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా బలవంతపు దండకాలు చేస్తున్నారన్న విమర్శ వినరాలేదు. భవిష్యత్తులో కూడా ఇదే సదభిప్రాయం కొనసాగాలంటే - క్రిందిస్థాయి ఉద్యోగులను దండకాలకు దూరంగా పెట్టడం మంచిది. ప్రజల నుంచి స్వచ్ఛంద విరాళాలు సేకరించడానికి ఎవరెవరికి అధికారం వుందో స్పష్టంగా సమాచారం తెల్పి, తతిమా వారెవరైనా చేయి చాచినట్లు తెలిస్తే - కఠినంగా చర్య తీసుకోవడం అవసరం. విరాళాలు సేకరణలో పారదర్శకత, ఇచ్చిన వారి వివరాలు పత్రికల ద్వారా ప్రజలకు తెలియజేయడం కూడా సరైన పద్ధతి. ఆ మాత్రం మెళకువ పాటిస్తే ఎస్పీ గారు మరింతగా జనాభినందనలు అందుకొంటారు.

జనార్దనరెడ్డి

మొదటి పేజీ కొరవ

అధ్యయంలో వెలుగుచూసిన ఈ అంశాలపై రిజర్వు బ్యాంకుతో సహా అందరినీ నిలదీశారు జనార్దనరెడ్డి గారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రతి బ్యాంకు తమ అప్పులో 18శాతం మేర రైతులకిచ్చి తీరాల్సినట్లు; సాలార్షు వడ్డీకి నిర్వహణ వ్యయం క్రింద ఒకటి రెండు శాతం మాత్రం అదనంగా కల్పి తక్కువ వడ్డీకి రైతులకు అప్పులిచ్చేటట్లు; భూమి కొలుకు తీసుకొని సాగు చేసుకొనే వారికి కూడా పంట రుణాలు ఇచ్చేట ట్లు బ్యాంకులను ఒప్పించడానికి జనార్దనరెడ్డి గారు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. అందులో ఆయన సఫలీకృతుడైతే దేశ వ్యాప్తంగా రైతాంగం ఎంతో లాభపడుతుంది. దాదాపు లక్ష కోట్ల రూపాయలకు పైగా అదనంగా రైతులకు బ్యాంకులు అప్పులు ఇవ్వవలసి వస్తుంది. జనార్దన రెడ్డిగారి కృషి ఫలించాలని ప్రతి రైతు అభిలషిస్తాడు. ఆశీర్వచనం అందిస్తాడు.

ప్రతిష్ట

మొదటి పేజీ కొరవ

రాజశేఖరరెడ్డి పట్ల వుండిన ప్రచారాభిప్రాయాలు మసకబారాయి. ఇప్పుడు ఇంత అనారోగ్యం తర్వాత కూడా మొండి తనంతో పాదయాత్ర కొనసాగించడం ద్వారా ఆయన ప్రతిష్ట ఆకాశానికెగస్తున్నది. భవిష్యత్ కాంగ్రెస్ రాజకీయాలలో ఆయనకెంతో కలిసి వచ్చే విషయమిది. పాతికేళ్లనుంచి ప్రథమశ్రేణి నాయకత్వంలో వున్నా - రాష్ట్రస్థాయిలో ప్రజలతో మమేకతలేదు. కాంగ్రెస్‌లో బలీయమైన వర్గానికి పెత్తందారుగానే పేరు; ఇప్పుడు ఈ పాదయాత్రతో ఆయన ప్రజలను ప్రభావితం చేయగల్గిన నాయకుడిగా ఎదిగాడు. కాంగ్రెస్‌లోని అంతర్గత వైమనస్యాలతో విసుగుచెంది, యధాలాపంగా ప్రారంభించిన పాదయాత్ర ఇటు రాష్ట్ర రాజకీయాలను, అటు తన స్వంత రాజకీయ ప్రతిష్టను ప్రభావితం చేయడం - ఆయన అదృష్టం.

ట్రాఫిక్

9వ పేజీ కొరవ

రోడ్డుకు ఇరువైపుల భారీ లారీలను నిలిపి వుంచడంతో ప్రయాణించే వాహనాలకు రోడ్డు మార్జిన్‌లో పార్కింగ్ చేసే స్థలం లేక నడిరోడ్డు మీదే ఆపుకోవడంతో ట్రాఫిక్ జామ్, మరియు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి ట్రాఫిక్ విభాగం పోలీసులు భారీ సంఖ్యలో వున్నా వీరిని సమన్వయపరిచే వాళ్లు లేకపోవడంతో మొక్కుబడి డ్యూటీలు నిర్వహిస్తూ ఎప్పుడు పశువులతో లారీ వస్తుందా, ఎవరు డబ్బులు ఇస్తారా అన్న ధ్యాసతో కాలం గడుపుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఆటోల వద్ద నుండి, అక్రమంగా తిరిగే జీపులు, వ్యానుల నుండి రోజువారీ వసూళ్లు చేస్తున్నారు. ఉదయగిరి రోడ్డు సెంటర్లో జీపులు, వ్యానులు ట్రాఫిక్‌కు అడ్డంగా పెట్టి ఇబ్బంది కలిగిస్తున్నా పట్టించుకోరు. ఎస్పీ బోక్యం చేసుకొని కావలి పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థను మెరుగుపరచాల్సి వుంది.

శీలం

6వ పేజీ కొరవ

గ్రామం నుంచి వెళ్లిపోమనడం అన్యాయం... అక్రమం. జిల్లా ఎస్పీ అయినా ఈ యువతికి అండగా నిలబడి కామాంధుడిని కటకటాల వెనక్కు నెట్టాల్సి వుంది.

నెల్లూరుముచ్చట్లు

7వ పేజీ కొరవ

వీరు నెల్లూరులో ఏప్రిల్ 30తేది ప్రారంభించారు. ఇక్కడ జూనియర్, సీనియర్, ఇంటర్లతో పాటు, ఎంసెట్ లాంగ్‌టర్మ్ శిక్షణనిస్తారు. ఈ నేపథ్యంలో ఈ నెల 30తేది సాయంత్రం 5గంటలకు ఏసీ కాలేజ్‌లో శ్రీ చైతన్య విద్యాసంస్థల తరపున, పేరెంట్స్ మీట్ నిర్వహించారు. ఈ విద్యాసంస్థలలో పనిచేసే లెక్చరర్లు, నిర్వాహకులు తల్లితండ్రుల సందేహాలు, సంస్థ ప్రణాళికలు వివరిస్తారట.

చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు ఉచిత వైద్యం

నెల్లూరు విజయమహల్ గేటు దగ్గరున్న శివప్రియ చెవి, ముక్కు, గొంతు వైద్యశాల మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 28తేది ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో చూపించుకొనే వారికి మందులతో పాటు అవసరమైన వారికి ఆడియోమెట్రి, ఎండోస్కోపి పరీక్షలు ఉచితంగా చేస్తారు. ఈ శిబిరాన్ని వినియోగించుకోమంటున్నాడు ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ వెంకట రమణారెడ్డి.


కాకతీయ మ్యారేజ్ లింక్స్
3రాష్ట్రాలలో 18 బ్రాంచిలతో
24సంల సుదీర్ఘానుభవంతో
ఫ్లాట్‌నెం.3, గ్రీన్‌మెడోస్ అపార్ట్‌మెంట్, దర్గామిట్ట
(మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి ఎదురుగా)
నెల్లూరు. ఫోన్: 2314031, 2313833
సెల్: 98481 - 97222


కుట్టి విద్యానికేతన్ (E.M. & T.M.) హైస్కూల్
(A.P. ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ) L.K.G. నుండి X వరకు
పోస్టల్ కాలనీ, నెల్లూరు - 4. ఫోన్ : 2333107
2002 - 2003 సం॥ పు 10వ తరగతి మా ఆణిముత్యాలు
528/600

బి. మనోజ్ కుమార్
Maths లో 100/100


పి. రంజిత్ 495

పి. నివేదిత 485

యమ్. నవీన 460

యస్. హనుమారెడ్డి 459

యస్.కె. సల్మ 458

యస్. నరేంద్ర 430

యన్. హిమజ 421


జె. అర్జున 420

వి. లక్ష్మీచైతన్య 416

డి. ప్రవీణ్ 415

డి. ప్రదీప్‌కుమార్ 412

యస్.డి. జాస్మిన్ 404

యస్. శ్రీవిద్య 402

యల్. ఆదిత్య 387

యస్.కె. ముజాఫర్ 372

యస్. కీర్తి 367
శ్రమించి, మా చిన్నారుల అభ్యుదయానికి, అభివృద్ధికి నిరంతరం కృషిచేసిన, చేస్తూ వున్న అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు - చిన్నారులకు అభినందనలు
Play Class నుండి X వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
ఆధునిక సౌకర్యములతో, సరికొత్తగా నిర్మించబడిన భవనంలోనికి స్వాగతం - సుస్వాగతం.
లతీఫ్ కుట్టి
కరస్పాండెంట్
కుట్టిగ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు

కోవూరులో "నిరంతర మద్యం"


కోవూరులో 24గంటలు మద్యం మందుబాబులకు అందుబాటులో వుండడం వల్ల పలు కాంతిభద్రతల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రాత్రి 12గంటల తర్వాత కూడా కోవూరులో

అడిగేవారేరీ?

బ్రాందీషాపులను మూయడం లేదు. తెల్లవారుజామున టీ దుకాణాల మాదిరి బ్రాందీషాపులను తీసేస్తున్నారు. దీనివల్ల రాత్రి రెండు గంటల సమయంలోనూ రోడ్లపై మందుబాబులు రకరకాల విన్యాసాలు చేస్తూ కనపడుతున్నారు. చీకటి పడ్డాక రోడ్లపై ఒంటరిగా మహిళలు నడవడం కష్టమయ్యింది. కోవూరులోని అన్ని బ్రాందీషాపుల్లోనూ బాలకార్మికులే సహాయకులుగా పనిచేస్తుండడం విశేషం. ఎంత టార్గెట్ వున్నా, మరెంతగా లంచాలు తీసుకొన్నా 24గంటలు బ్రాందీషాపులు తెరచి వుంచడం ఏమిటండీ?

కరవు పనిగా దుమ్ము ధూళి తొలగింపు

వెంకటగిరి గ్రామంలోని రోడ్లపై పేరుకపోయిన దుమ్ము, ధూళి చెత్త తొలగింపుకు పంచాయితీ శ్రీకారం చుట్టింది. కరవు పనుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని పంచాయితీ చేపట్టినట్లు సర్పంచ్ గిరిజా కుమారి చెప్పారు.



రాజీవ్‌గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నెల్లూరు దండువారివీధిలో కౌన్సిలర్ పులిమి శైలజ ఏర్పాటు చేసిన సహపంక్తి భోజన కార్యక్రమంలో పత్తిబాబు, జడ్పీ చేర్మన్ చెంచలబాబు, ఎమ్మెల్యే వివేకా ఉడతా వెంకట్రావు తదితరులు.

రాంబాబుపై రూరల్ గుర్రు

నెల్లూరు రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో పాత కేసులను లోడి నిందితుల పేర్లను బయటకు లాగి జైలుకు పంపిస్తుండడంతో ఎస్‌ఐ రాంబాబుపై అధికార తెలుగుదేశం నాయకులు కన్నెర్రజేస్తున్నారు. నెల్లూరు మూడవపట్టణ పోలీస్‌స్టేషన్ నుంచి రూరల్ స్టేషన్‌కు బదలీ అయిన ఎస్‌ఐ రాంబాబు ప్రతినిత్యం స్టేషన్ పరిధిలోని ఏదో ఒక గ్రామానికి వెళ్లి పాత కేసుల విచారణను మొదలెట్టుతున్నారు. గ్రామ రౌడీలను పిలచి బుద్ధిగా మసలుకోకపోతే తగినశాస్తి చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తుండేసరికి తెలుగు నాయకుల కడుపు మండిపోతుంది. రూరల్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో తెలుగు నాయకులే రచ్చబండ తీర్పులు చెప్పి బాగా సంపాదించుకొంటున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల్లో వున్న ఈ ప్రాంతంలోని ఒక ప్రముఖ కుటుంబీకులు ఎస్‌ఐను ఎలాగైనా మార్చాలని జిల్లా మంత్రి చంద్ర మోహన్‌రెడ్డిని కలసి కోరినట్లు తెలిసింది.

కావలి 'ట్రాఫిక్' రోతగా ఉంది

కావలి పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిమూలంగా తరచూ చిన్నచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రించడానికి నియమితులైన కానిస్టేబుళ్లకు ట్రాఫిక్‌పై సరైన అవగాహన లేకపోవడం, పార్కింగ్ స్థలాలను గుర్తించక పోవడంతో ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకొనే వారు లేకుండాపోయారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపడంతో వెనుక వస్తున్న వాహనాలు, ముందు వాహనాన్ని ఢీ కొట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అదే విధంగా పాదచారులు రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తుంది. రోడ్లమీద స్కూటర్లు, కార్లు వంటి వాహనాలు పార్కింగ్ స్థలంలో పెట్టక సరకులు కొనుగోలు చేయడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. వ్యాపార సంస్థలు పార్కింగ్ స్థలం చూపకుండా భవనాలు నిర్మించడంతో వ్యాపారం నిమిత్తం వచ్చేవారు తమ వాహనాలను రోడ్లమీదే పార్కింగ్ చేస్తున్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద వాహనాలను నడిరోడ్డులో పెట్టడంతో ఆ రోడ్డులో వెళ్లాలంటే తరచు ఇబ్బందుల నెదుర్కోవలసి వస్తుంది. పట్టణంలో లారీలకు స్టాండ్ లేకపోవడంతో జెండా చెట్టు నుండి ఉత్తర శివార్లు వరకు

తొరవ 8పేజీలో


కావలిలో "ర్యాంకుల యుద్ధం"

కావలి పట్టణంలోని జూనియర్ కళాశాలల మధ్య ప్రచార యుద్ధం జరుగుతుంది. తప్పుడు ప్రకటనతో విద్యార్థులను మోసపుచ్చే ప్రయత్నాలలో కళాశాలల యాజమాన్యాలు పోలీసుకేసులు పెట్టుకొని బజారున పడేంతవరకు వెళ్లారు. ఈ నెల 11తేది ఇంటర్ పరీక్షా ఫలితాలు వెలువడ్డాయి. పూర్తి ఫలితాలు తెలియక ముందే గుర్తింపు లేని శ్రీసాయి కళాశాల యాజమాన్యం తమ విద్యార్థికి 974 మార్కులు లభించాయంటూ స్థానికంగా

పోలీసుల కేసులో కళాశాలలు

వుండే డిష్‌లో యాడ్ వేసి రాష్ట్రస్థాయిలో ర్యాంకు లభించిందని సంచలనం సృష్టించారు. వాస్తవంగా ఆ కళాశాల విద్యార్థులకు 958 మార్కులు మాత్రమే లభించాయి. కాని పథకం ప్రకారం బోగస్ ప్రచారం చేయడంతో పత్రికలలో కూడా 974 మార్కులు లభించినట్లు వార్తలు ప్రచురించారు. 969 మార్కులతో పట్టణంలో ప్రథమస్థానం లభించిన సాయి కో-ఆపరేటివ్ కళాశాల యాజమాన్యం తమను, తమ విద్యార్థులను అవ

తొరవ 13పేజీలో



నెహ్రూ నికేతన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ, ఆర్.సి.నెం: 4172/99)

16/481, జీనిగలవారివీధి, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు -2. ఫోన్స్: 2346685, 2347392

10వ తరగతి, 7వ తరగతి పరీక్షలలో 100% ఫలితాలు సాధించిన సంస్థ

మార్చి 2003 సం॥ 10వ తరగతి ఫలితాలు

పరీక్షకు హాజరైన వారు	:	18
ఫస్ట్‌క్లాసులు	:	16
సెకండ్ క్లాసు	:	1
థర్డ్ క్లాసు	:	1

LKG నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్లు జరుగుచున్నవి.

మార్చి 2003 సం॥ 7వ తరగతి ఫలితాలు

పరీక్షకు హాజరైన వారు	:	54
ఫస్ట్‌క్లాసులు	:	48
సెకండ్ క్లాసులు	:	6

హాస్టల్ వసతి కలదు

స్కూలు పునఃప్రారంభం 02-06-2003

బ్రాంచ్: విడవలూరు, రేబాల సెంటర్, నెల్లూరు జిల్లా. ఫోన్: 222203

Correspondent REMA NAIR

పదేళ్ల ప్రగతి సాధకునికి శుభాకాంక్షలు



శ్రీ నారా చంద్రబాబు నాయుడు



శ్రీ ప్రసన్నకుమార్‌రెడ్డి



కోవూరు శాసనసభ్యునిగా దశాబ్దకాలం ప్రజాసేవే పరమావధిగా, బడుగు వర్గాల బాగు కోసం, దళిత జనుల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతూ నియోజకవర్గ ప్రజల మనసుల్లో నిలిచి తనకు తానే సాటి అనిపించుకొన్న మన నాయకుడు

శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమారరెడ్డి గారికి

నా హృదయ పూర్వక శుభాకాంక్షలు



పూండ్ల జాన్ బజాక్ మిల్టన్

మాజీ మండల తెలుగుయువత అధ్యక్షులు

కోవూరు పంచాయతీ సభ్యులు

వృద్ధాప్యంలో `మైల' ప్రమాదమే

ఆర్. కాత్యాయని బుచ్చిరెడ్డిపాళెం
* మా అమ్మకు 55ఏళ్లు. మూడు నెలల నుంచి తెల్ల, ఎర్రమైల అవు తూంది. పరిష్కారం చెప్పండి?

55ఏళ్ల వయస్సులో ఎర్ర, తెల్ల మైల అవుతుంటే ఖచ్చితంగా డాక్టర్ దగ్గర చూపించుకోవాలి. ఈ వయస్సులో గర్భాశయంలో క్యాన్సర్ వచ్చే అవకా శాలు ఎక్కువగా వున్నాయి. డాక్టర్ పరీ క్షించాక స్కానింగ్ అవసరమైతే బయాప్సీ



డా॥ జి.ఆర్.జ్యోత్స్నలత MBBS DGO FCGP
ప్రసూతి మరియు గర్భకోశవ్యాధుల నిపుణులు
జ్యోత్స్న మెటర్నిటీ & ఫెర్టిలిటి సెంటర్
సాయిబాబామందిరం కుడిప్రక్కన
నెల్లూరు-1. ఫోన్: 2345599

చేయాల్సి వస్తుంది. రిపోర్ట్ వచ్చాక, దాన్ని బట్టి చికిత్స మొదలు పెట్టాలి.

ఎ.శైలజ గూడూరు
* మా అమ్మకు 45ఏళ్లు. గత ఏడా దిగా విపరీతంగా చెమటలు పోస్తు న్నాయి. ఒళ్లు మంట, నిద్ర లేమితో బాధపడుతూంది. సలహా చెప్పండి?

విపరీతంగా చెమటలు పోయడం, ఒళ్లు మంటలు, నిద్ర రాకపోవడం, నీరసం, అలసట, మూత్రసంబంధమైన సమస్యలన్నీ నెలసరి ఆగిపోయే ముందు ఆడవారిలో సాధారణంగా కనిపించే సమస్యలే. మరీ ఇబ్బందిగా వుంటే గైనకాలజిస్ట్‌ను కలిస్తే హార్మోన్ థెరపీ చేసి తగ్గిస్తారు.

జి.గాయత్రి కావలి
* గతంలో గర్భం వచ్చినపుడు తొమ్మి దవనెలలో ఫిట్స్‌వచ్చి బిడ్డ పోయింది. నేను అతికష్టం మీద కోలుకొన్నాను. ఇప్పుడు మళ్లీ గర్భం వచ్చింది. భయంగా వుంది. సలహా యివ్వండి?

గర్భిణీ ప్రతినెలా రక్త పరీక్షతో పాటు మూత్ర పరీక్ష చేయించుకోవడం ఉత్తమం. ఈ పరీక్షలవల్ల రక్తహీనత, బిపిలు ఏ మోతాదులో వున్నాయో తెలు సుకోవచ్చు. గతంలో మీకు బిపి మూలంగా ఫిట్స్ వచ్చి వుంటాయి. ఈసారి ఫిట్స్ వచ్చే అవకాశాలు చాలా తక్కువ. బిపి మాత్రం కనపడవచ్చు. డాక్టర్ దగ్గరకు వెళ్లి అవసరమైన మం దులతో దాన్ని అదుపులో పెట్ట వచ్చు.

కె.రమాదేవి నెల్లూరు
* మా బాబుకు ఏడాది నిండింది. బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం వుం డాలని భావించి లూప్ వేయించు కోవాలనుకొంటున్నాను. దీని వల్ల కొన్ని ఇబ్బందులుంటాయంటు న్నారు; సలహా చెప్పండి?

బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం వుం డను లూప్ పద్ధతి ఎంచుకోవడం ఉత్త మం. దీని వల్ల పెద్దగా ఇబ్బందులుం డవు. కొందరిలో మైల నాలుగు నుంచి ఎనిమిది శాతానికి పెరగడం, ఇన్‌ఫెక్షన్ ఒకటి నుంచి మూడు శాతం వరకుం డడం జరుగుతుంది. ఇబ్బందనిపిస్తే లూప్‌ను తీసివేయవచ్చు.

ఇళ్లలో విగ్రహాలు నిషిద్ధం కాదు

జమున ప్రణవి మదనపల్లి
* రాతి విగ్రహాలు ఇంట్లో పెట్టు కోవచ్చా? నిత్యం నైవేద్యం సమ ర్పించాలా? సాలి గ్రామాల సంగతి ఏమిటి?

రాతి విగ్రహాలైనా ఇళ్లలో పూజిం చుకోవచ్చు. నిషిద్ధం లేదు. నైవేద్యం సమర్పిస్తే మంచిదే. ఇంట్లో లేని సమ యాల్లో బెడ్‌ల్యాంప్ వెలిగి వుండాలి. సాలి గ్రామాల విషయమూ ఇంతే!

పి. జానకి గుంతకల్లు
* మీ మాట వినక ఆగ్నేయం లెట్రిన్ ట్యాంకు కట్టించాము. అనారో గ్యాలు మొదలయ్యాయి.

అనారోగ్యాలే కాదు. తూర్పు, దక్షిణ ప్రభావాలు కూడా మీపై దాడి చేస్తాయి. వెంటనే తీసివేయండి.

మైథిలీ విఠల్ పెనుగొండ
* మా మామిడి తోటలో నైరుతిలో మా తాతగారి సమాధి వుంది. అట్లా వుండవచ్చా?

అక్కడ మీ నివాస స్థానం లేదు కాబట్టి సమాధి లెక్కలేదు. అయితే సమాధి తులసికోటలో నిత్యం దీపం వెలిగించండి.

గృహవాస్తు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 2338159

కె. కోదండరామరెడ్డి కడప
* మా యింటి వాస్తు బాగానే వుంది. కాని ఆర్థిక పరిస్థితులు దిగజారు తున్నాయి. పరిష్కారం చెప్పరూ?

ఉత్తర దోషాలేవో వుంటాయి. పైగా హస్తసాముద్రికం ప్రకారం శని, కుజుడు కలిశారేమో చూపించుకోండి.

డా. కేశవరెడ్డి పెనుగొండ
* వాయివ్యం ఉత్తరంలో గేటు పెట్టిం చాము. మనః పరిస్థితి బాగోలేదు. ఎప్పుడూ ఉద్రిక్తంగా ఉంటుంది?

ఉత్తర వాయువ్యం గేటు తీసివేసి గేటు పశ్చిమ వాయివ్యంలో పెట్టండి.

కె. శైలజాబాల కర్నూలు
* మా యింటిలో ఆలయం వుంది. అలా వుండవచ్చా?

వాయువ్యం గదిలో దేవుడి మంది రానికి అభ్యంతరం లేదు. అయితే గోపుర కలశాలు, గంటలు, స్తంభాలు వుండ రాదు.

గొంతు క్యాన్సర్! తస్మాత్ జాగ్రత్త

ఎస్.ప్రభాకర్ అనంతసాగరం
* గొంతు క్యాన్సర్ లక్షణాలేమిటి? గొంతు క్యాన్సర్ రాకుండా ఎటువంటి జాగ్ర త్తలు తీసుకోవాలి?

గొంతులో మింగుడుపడడం కష్టంగా, గొంతు వాపు, గొంతు నొప్పి బాగా వుండి మందులకు తగ్గకపోయినా, నసగావున్నా, రక్తం పడుతున్నా గొంతు క్యాన్సర్ అయ్యే అవకాశాలున్నాయి. 40సంవత్సరాలు పైబడిన వారిలో ఈ లక్షణాలు ఎక్కువ రోజులుంటే తప్పని సరిగా డాక్టర్‌ను సంప్ర దించాలి. గొంతు క్యాన్సర్ జన్యుసంబం ధంగా, వంశపారం పర్యంగా రావడంతో పాటు పొగత్రాగడం, ఆల్కహాల్ సేవించడం, గుట్కాలు వేసుకోవడం, ఎక్కువగా గొం తును ఎక్కువగా ఉపయోగించే గాయకులు, కళాకారులకు కూడా రావచ్చు. చెడు అలవాట్లకు దూరంగా వుండడం మం చిది.

కె.ధనుంజయరావు కావలి
* ట్యాన్సిల్స్ ఆపరేషన్ చేయించుకొం దామంటే మిత్రులు వద్దు, శరీరానికి అవి రక్షణ కల్గిస్తాయని చెబు తున్నారు. మీ సలహా ఏమిటి?

ట్యాన్సిల్స్ ఆపరేషన్ మీద ప్రజల్లో చాలా అపోహలున్నాయి. ట్యాన్సిల్స్ మన శరీరానికి కొద్ది మోతాదులో రక్షణ కల్పి స్తాయి. ఈ రక్షణ 12ఏళ్ల వరకే. ఆ తర్వాత వీటి వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. తరచూ చీము పట్టే ట్యాన్సిల్స్ వల్ల ఎటువంటి ఉపయోగం లేకపోగా మన శరీరానికి హాని కలిగిస్తూ వుంటాయి. ఇటువంటి ట్యాన్సిల్స్‌ను నాలుగేళ్ల వయస్సు నుండి ఎప్పుడైనా తొలగించడం మంచిది. ట్యాన్సిల్స్ ఆపరేషన్ చేయించడం వల్ల గొంతు మార్పు వస్తుందని, మాట పడిపోతుందని కొందరిలో అపోహ వుంది. ట్యాన్సిల్స్‌కు మాటకు ఎటువంటి సంబంధం లేదు. ఒకసారి ఆపరేషన్ చేసిన తర్వాత మళ్లీ ట్యాన్సిల్స్ వచ్చే అవకాశమే లేదు. కాబట్టి ఎవరైనా నిరభ్యంతరంగా ఆపరేషన్



డా॥ ఎ. వెంకటరమణారెడ్డి
M.S.(E.N.T) F.C.G.P.
చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు
శివప్రియ (E.N.T) హాస్పిటల్, విజయమహల్‌గేటు వద్ద
నెల్లూరు. ఫోన్: 2321224

చేయించు కోవచ్చు.

సి.సుజాత నెల్లూరు
* మా పాపకు ఏడేళ్లు. ఆమెకు తరచుగా కుడి ముక్కు నుండి రక్తం కారుతూంది. ఎప్పుడంటే అప్పుడు, నిద్రలో కూడా ఇదే వరుస. ఈ రుగ్మత తగ్గేదెలా?

పిల్లలలో ముక్కు నుండి రక్తం కారడానికి వేడి, జలుబు కారణం కావచ్చు. పిల్లలు ముక్కులోపల వేలు పెట్టి గిల్లడం వల్ల కూడా రక్తం వస్తుంది. అరుదుగా ముక్కులో వుండే పాలిప్స్, సైనసైటిస్ వల్ల రక్తం రావచ్చు. రక్త కణాలలో మార్పు వల్ల కూడా ఇది వస్తుంది. తరచూ రక్తం కారు తుంటే నిర్లక్ష్యం చేయకుండా డాక్టర్‌ను చూపించి తగిన చికిత్స చేయించుకోవాలి.

దవడ తేడాల్లో ఫిక్సడ్ క్లిప్పులు

. శ్యామ్‌సుందర్‌రావు ఆత్మకూరు
* నాకు 55ఏళ్లు. దవడలోని పళ్లు చిగురు చీముపట్టి కదులుతున్నాయి. నేను షుగర్‌తో చాలా రోజులుగా బాధపడుతున్నాను. నా పళ్లు కదల కుండా చేయడానికి వీలుందా?

రక్తంలో గ్లూకోజ్ ఎక్కువగా వుంటే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. కాబట్టి షుగర్‌ను అదుపులో వుంచుకో



డా॥ డి.నారాయణరెడ్డి M.D.S.(Osm)
డెంటల్ ప్రోస్థటిక్ & ఇంప్లాంట్ స్పెషలిస్టు
డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్
రంగతోట, నెల్లూరు. ఫోన్: 2301346

వాలి. పంటికి చిగురుకు మధ్య గార ఏర్పడి అందులో సూక్ష్మజీవులు ఆవాస మేర్పరచుకోవడం వల్ల చిగురు వాస్తుంది. ఈ సమస్య ఎక్కువకాల ముంటే పళ్లు కదలి ఊడిపోయే అవకాశముంది. మీకు పంటి చుట్టూవున్న గార ముందుగా తొలగించాలి. ఇందుకోసం రూట్‌ప్లేనింగ్ చికిత్స చేయాలి. అరిగిపోయిన పంటి ఎముక స్థానంలో కృత్రిమ ఎముక పెట్టి పంటి కదలిక లేకుండా చేయవచ్చు.

. సహన నెల్లూరు
* నాకు 22ఏళ్లు. నాకు క్రింది దవడ పైదవడ కంటే బాగా ముందుకు వచ్చి వుంది. ఇది కాకుండా పైదవడ, క్రింది దవడలో దంతాలు ఒకదానిపై ఒకటి వచ్చి వున్నాయి. వీటిని ఇప్పుడు సరిచేయవచ్చా?

ఒకదానిపై ఇంకో పన్ను వచ్చి వుంటే సమస్యను ఫిక్సడ్ క్లిప్పుల ద్వారా సరిచేయవచ్చు. కొద్ది మందికి పైదవడ క్రింద దవడ కంటే పెద్దదిగా వుండి సమస్యలు సృష్టిస్తుంది. క్రింది దవడను శస్త్రచికిత్స ద్వారా సరిచేసి పైదవడతో అనుకూలంగా వుండేట్లు చేయవచ్చు. ఈ చికిత్సలో ముందు ఫిక్సడ్ క్లిప్పుల ద్వారా పళ్లను సరిచేసి, దవడకు శస్త్ర చికిత్స చేయవచ్చు. క్రింది దవడను చిన్నదిగా చేసే ప్రక్రియలో రెండు పళ్లను తొలగించాల్సివస్తుంది.

ఎం. కృపాకరరావు కావలి
* నాకు 20ఏళ్లు. పైదవడ రెండు దంతాలు ఇరువైపుల ఒకటి చొప్పున రాలేదు. వీటి స్థానంలో కృత్రిమ దంతాలు అమర్చవచ్చా. ఇవి సహజ సిద్ధమైన దంతాలు అనిపిస్తాయా?

చాలా మందికి పైదవడలో ముం దు దంతాలు పక్క దంతాలు ఏర్పడ కుండా వుంటాయి. దీనివల్ల పైదవడలో ముందు భాగాన వుండవలసిన ఆరు దంతాల స్థానంలో నాలుగే వుండి పళ్ల మధ్య ఖాళీలు ఏర్పడతాయి. ముందుపళ్ల మధ్యగల ఖాళీలను ఫిక్సడ్ క్లిప్పుల ద్వారా సరిచేసి దంతాలు వుండవలసిన స్థానంలో కృత్రిమ దంతాలు అమర్చాలి. దంతాలు కృత్రిమ మనిపించకుండా ఇంప్లాంట్ స్క్రూ ముందు అమర్చి దీని ఆధారంగా సిరామిక్ దంతాలు అమర్చడంవల్ల ఇవి జీవితకాల మంతా వుంటాయి.

సూపర్ స్పెషలిస్టులతో ఆరోగ్య సలహాలు

పాఠకుల ఆరోగ్యపరమైన సందేహాలకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందించడం కోసమే ఈ శీర్షిక; మీ సందేహాలు, ప్రశ్నలు

ఆరోగ్య దీపిక
జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
రంగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354

చిరునామాకు పంపండి!

సిట్టింగ్ పేరుతో చీటింగ్

యస్. శిరీష సికింద్రాబాద్
* సిట్టింగ్స్ అంటే ఏమిటి? బరువు తగ్గడానికి ఎన్ని సిట్టింగ్స్ తీసు కోవాలి?

మా 'ఒబేసిటీ క్లినిక్'కు బరువు తగ్గడానికి వచ్చే ప్రతి ఒక్కరూ నన్ను అడిగే మొట్టమొదటి ప్రశ్న ఇది. సిట్టింగ్స్ అనే పదాన్ని ఒబేసిటీ సెంటర్ల వాళ్లే సృష్టించారు. అసలు అలాంటి పదం డిక్షనరీలో ఎక్కడా లేదు. ఒబేసిటీ అంటే సిట్టింగ్స్ అని, సిట్టింగ్స్ అంటే ఒబేసిటీ అని ఒకదానికొకటి పర్యాయపదాలుగా మారిపోయాయి. బరువు తగ్గడానికి డైటింగ్ కాని, వాకింగ్ గాని చేయక్కర్లేదు అని పత్రికలలో, టివి ఛానెల్లో ప్రకటనలు ఇస్తారు. అమాయక ప్రజలు వాటిపట్ల ఆకర్షితులై అలాంటి ఒబేసిటీ సెంటర్లకు వెళ్తారు. వాళ్లు వెళ్లిన వాళ్లను పూర్తిగా వివస్త్రలు చేసి ఒంటికి కరెంటు పెడతారు. ఆ తర్వాత మీరు డైటింగ్ చెయ్యాలి, ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట వాకింగ్ చెయ్యాలి అని చెప్తారు. ప్రతి 15రోజులకొకసారి ఒక సిట్టింగ్ ఉం టుంది. ఆ విధంగా మీరు ఆరు నెలలు అంటే 12సిట్టింగ్స్ మా వెయిట్ రిడక్షన్ ట్రీట్‌మెంటు తీసుకోండి అని చెప్తారు. దానికి వాళ్లు 10వేల నుంచి 15వేల వరకు వసూలు చేస్తారు. సిట్టింగ్స్‌కు వాడే మెషిన్ ఇసిజి తీయడానికి వాడే పరికరంలా ఉం టుంది. మన ఒంటికి పాడ్స్ చుట్టి బల్లమీద పూర్తి నగ్నంగా పడుకోబెట్టి, మంచి మ్యూజిక్ గాని, పాటలుగాని పెట్టి తక్కువ ఓల్టేజి గల కరెంటు పాసు ఇస్తారు. అటువంటి సిట్టింగ్స్ అంటే. వీటిని సిట్టింగ్స్ అందామా? ఛీటింగ్స్ అందామా? మీరే నిర్ణయించుకోండి. దీనివల్ల మనం బరువు తగ్గే పనైతే మరల మనల్ని డైటింగ్ చేయమ నడం ఎందుకు? వాకింగ్ చేయమనడం ఎందుకు? ఎన్నో ఏళ్లు కష్టపడి వైద్య విద్యను అభ్యసించిన వారికి సాధ్యంకాని పని వాళ్లకు ఎలా సాధ్యపడుతుంది? వాళ్లకు శరీరధర్మ,



డా॥ యం.పెంచలరెడ్డి M.D., DCP
రోగనిర్ధారణ శాస్త్రవేత్త మరియు స్థూలకాయ నివారణ నిపుణులు
ఒబేసిటీ క్లినిక్ - 2000 A.D
ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు
ఫోన్: 0861 - 2324405

శరీరనిర్మాణ, రోగ నిర్ధారణ శాస్త్రాల గురించి ఏమి తెలుసు? వాళ్లు నకిలీ డాక్టర్లు. ఏ క్వాలిఫైడ్ డాక్టరు కూడా అలాంటి మోస పూరితమైన ప్రకటనలు ఇవ్వరు. అలాంటి బరువు తగ్గే మెషిన్లు ఏమైనా ఉంటే కార్పొరేట్ హాస్పిటల్ వాళ్లు ఊరుకుంటారా? అలాంటి పర్సనల్ స్లిమ్మింగ్ మెషిన్లు ప్రతి ఊర్లోను లభ్యమవుతాయి. మీరూ ఒక మెషిన్ కొనుక్కొని ప్రతిరోజూ మీ ఒంటికి కరెంటు పాసు ఇచ్చుకోవచ్చు. కరెంటు పెడితే క్రొవ్వు కరిగి బరువు తగ్గేపనైతే ఒకప్పుడు వెండితెర మీద ఒక వెలుగు వెలిగిన అందాల తారలు మంజుల, జయచిత్ర, లత, నళిని, దివ్యవాణి, రోజారమణి, వాణిశ్రీ బరువు తగ్గరా? మీరే ఆలోచించండి

సినిమా

సెలీనాపై సునీల్ కన్ను

తనతో ఈ మధ్య రాసుకొని, పూసుకొని తిరుగుతున్న హీరోయిన్ సెలీనా క్లిట్లిపై, హీరో సునీలొట్టి ప్రేమావేశంతో ఆపు కవిత్వం చెబుతున్నారు. సెలీనా ఎంతో సెక్సీగా వుంటుంది. సున్నితంగా వుంటుంది. ఆమె ఎంతో ప్రతిభవున్న నటి. ఏనాటికైనా బాలీవుడ్ సీన్‌పై ఒక వెలుగు వెలగడం ఖాయం

పొంగి పార్లుతున్న కవిత్వం

అంటున్నారు. సెలీనా నీలి కళ్లు మీరు చూడలేదా? లేత చర్మం పరిశీలించలేదా? తళుక్కున మెరిసే పెదాలకోసల్లో నవ్వు చూశారా అంటూ వచన కవిత్వం చెబుతున్నారు. ఈ కవిత్వంలోనే బిపాసా బసు, సెలీనా ముందు ఎందుకు పనికొస్తుందని చెప్పడం బిపాసాకు కోపం తెప్పించింది. సెలీనాను సునీల్ ఇంకా ఇష్టమొచ్చిన రీతిలో పొగుడుకోవచ్చు. మధ్యలో తన ప్రస్తావన ఎందుకన్నది ఆమె ప్రశ్న.

నమిత తహతహ

సొంతం చిత్రం ద్వారా తెలుగు సినీరంగ ప్రవేశం చేసిన అందగత్తె నమితకు అదృష్టం కలసిరాలేదు. తొలి చిత్రం సరిగ్గా ఆడలేదు. అయినా ఆమెకు 'జెమినీ' చిత్రంలో వెంకటేష్ సరసన నటించే అవకాశం వచ్చినా ఈ సినిమా 'సొంతం' బాటలోనే నడిచింది. ప్రస్తుతం ఉషాకిరణ్ మూవీస్ తీస్తున్న 'ఒకరాజు - ఒకరాణి' చిత్రంలో నటిస్తున్న నమిత ఈ మధ్య రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల స్టేజీ ప్రదర్శనలకు సైతం హాజరయ్యింది. ఈ విషయాలపై నమితను కదల్చినప్పుడు తెలుగు చిత్రసీమలో సెంటిమెంట్లకు ఎంతో విలువనిస్తారని; తొలిచిత్రం హిట్టయితేనే వరుసగా అవకాశాలొస్తాయని; గ్లామర్ వుండబట్టి ఒకరాజు - ఒకరాణి, ఒకరాధ ఇద్దరు కృష్ణులు చిత్రాల్లో అవకాశమొచ్చిందని; ఈ చిత్రాలు హిట్ కాకుంటే ఇక తన పని సరి అన్నది - నమత!



'పలనాటి బ్రహ్మనాయుడు' చిత్రంలోనాలి బిండ్రే, బాలకృష్ణ

నగ్న నిద్ర నాకిష్టం

బిపాసా బసు సిగ్గిడిచేసింది. తన వ్యక్తిగత విషయాన్ని కూడా నిర్లజ్జగా చెబుతోంది. రాత్రి పడుకొనే సమయంలో నగ్నంగా నిద్ర పోవడం తనకు భలే ఇష్టమని చెప్పింది. పుట్టిన బిడ్డకు గుడ్డలు ఉండవని తానూ బెడ్‌పై అలానే వుండాలని కోరుకుంటూ దాన్నే ఆచరిస్తున్నానని చెప్పింది. ఈ మధ్య విడుదలైన పలు హిందీ సినిమాల్లో కాస్త ఫ్రీగా నటించి యువతరం మనసులు దోచిన మగువ బిపాసాబసు స్వంత పనులమీద హైదరాబాద్ వచ్చింది. ఈ సందర్భంగా ఆమెను కలసి మీ కాస్ట్యూమ్స్ ఛాయిస్ ఏమిటని అడిగితే సంప్రదాయ దుస్తులలో వొదిగి వుండడమే తనకిష్టమంది. అయితే నిద్రపోయే సమయంలో పుట్టినప్పుడెలా వుంటారో అలానే నిద్రపోతానని, అది ఎప్పటినుంచో తనకు అలవాటని చెప్పింది. గ్లామర్ ఫీల్డ్ కాబట్టి సినిమాల్లో కురచ దుస్తులు ధరించక తప్పదంటుంది.

సల్మాన్‌ను ప్రేమించే టైమెక్కడిది?

కాశ్మీరి తండ్రి, లండన్ తల్లి

బిపాషా చెప్పిన నిజం

ముద్దులపట్టి కత్రినా కైఫ్ మోడలింగ్ రంగం నుంచి బాలీవుడ్‌లో పాగా వేసింది. ఇప్పటికీ లండన్ వారాంతం షోలలో జరిగే ఫ్యాషన్ క్యాట్‌వాక్‌లో రెగ్యులర్‌గా దర్శనమిచ్చే కత్రినాకు, ట్రాన్స్‌పరెంట్ దుస్తులంటే భలే ఇష్టమట. తన అందానికి మరింత ఆకర్షణ కలిగించే దుస్తులేసుకొంటే తప్పేముందంటుంది భామ. ఇటీవల సల్మాన్ తమ్ముడు సొహైల్‌ఖాన్ జన్మదినోత్సవ వేడుకలకు హాజరవ్వడంతో పాటు, కత్రినా, సల్మాన్ ఒద్దికగా తిరగడం చూసిన బాలీవుడ్ వీరిద్దరూ ప్రేమలో పడ్డారని పుకార్లు రేపింది. సల్మాన్ తండ్రి, సలీమ్‌ఖాన్ ఇంకాస్తా ముందుకెళ్లి వీరిద్దరికీ పెళ్లి జరిపిస్తానన్నాడు. కాని ఈ వారంలో కత్రినా బాంబులాంటి మాట పేలుస్తూ - తనకు సల్మాన్‌ను ప్రేమించే తనకు టైమెక్కడిదంది. ఏ రోజు ఏ దేశంలో వుంటానో నాకే తెలియదు. ఇప్పుడే బాలీవుడ్‌లో అడుగుపెట్టాను; అప్పుడే పెళ్లా అంది. ఇప్పటికే ఐశ్వర్య వియోగంతో కుంగిపోయిన సల్మాన్ హృదయంలో ఈ ప్రకటన పెనుతుఫాన్లు రేపడం ఖాయం.

రమ్య 'కృష్ణ' పెళ్లి

12ఏళ్లుగా తెలుగు చిత్ర పరిశ్రమలో ఎదురుదెబ్బలు తగిలినా తట్టుకొని నిలబడిన హీరోయిన్ రమ్యకృష్ణ పెళ్లి ఖాయమైందట. ఇవివి సత్యనారాయణ దర్శకత్వంలో రోజా మూవీస్ తీస్తున్న చిత్రంలో నటిస్తున్న రమ్యకృష్ణ, షూటింగ్ గ్యాప్‌లో మాట్లాడుతూ తెలుగు ప్రేక్షకులు తనను అన్ని పాత్రల్లో

చూసి చెప్పే చేసుకొంటారట

ఆదరించారన్నది. గ్లామర్ పాత్రలు చేస్తూ అమ్మోరు చిత్రంలో అమ్మవారిగా నటించాను. ఆయనకిద్దరులో నెగటివ్‌రోల్; ఆహ్వానం, సొగ్గాడి కాపురంలో హోమ్లీ క్యారెక్టర్లు చేశాను. పంచతంత్రం కాల్‌గర్ల్‌గా చేసినా ప్రేక్షకులు మెచ్చుకొన్నారే తప్ప తిట్టలేదు అన్నది. మీ పెళ్లిపై రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి.

కొరవ 13పేజీలో

దర్శకుడు కృష్ణవంశీని పెళ్లి చేసుకొంటున్నారటగా అని అడిగితే - నేను చెప్పే వరకు అది నిజంకాదని అస్పష్టంగా సమాధానం చెప్పింది. నా గురించి బయట ఎంతో మంది ఎన్నో రకాలుగా మాట్లాడుతున్నారు; పెళ్లి చేసుకొంటే మాత్రం అందరికి చెప్పే చేసుకొంటానంది. పెళ్లయ్యాక కూడా నటించడం మానానని తేల్చిచెప్పింది.

గుట్టువిప్పని ఇషా

బాలీవుడ్‌లో సంచలనం సృష్టించిన బేసిక్ ఇన్‌స్టింక్ట్ సినిమాను హిందీలో తిరిగి తీస్తున్నారు. ఇంగ్లీషులో షరాన్‌స్టోన్ పోషించిన పాత్రను హిందీలో ఇషా కొప్పికర్ పోషిస్తుంది. ఇంగ్లీషు చిత్రంలోని హాట్ సీన్లన్నీ హిందీలో పెట్టారా? ముఖ్యంగా విచారణాధికార్లను తన కాళ్ల విన్యాసాలతో మత్తెక్కించేలా చేసే సీన్లు

'విజయం' పాపం అపజయం

సురేష్ ప్రొడక్షన్ సంస్థ విజయవంతమైన చిత్రాలు నిర్మించటంలో వాసికెక్కింది. ఆ సంస్థ అధినేత డి. రామానాయుడు చిత్ర నిర్మాణంలో విజయపథం సాగిస్తుంటాడు. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో నిర్మించిన "విజయం" చిత్రం అపజయం పాలైంది. దర్శకత్వంలో సుదీర్ఘ అనుభవమున్న సింగీతం శ్రీనివాసరావు "విజయం" చిత్రం రూపకల్పనలో విఫలమయ్యాడు.

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, సింగీతం శ్రీనివాసరావే వ్రాశాడు. ఇదొక పేలవమైన ప్రేమ కథ. సన్నివేశాల కూర్పులోనూ అసహజత్వం అలముకుంది. ఈ చిత్ర నేపథ్యం కూడా రొటీన్‌గా కాలేజీ వాతావరణమే. హీరో రాజు తన మిత్రబృందంతో అల్లరి చేస్తుంటాడు. రాజు (రాజా) హీరోయిన్ ఉషను (గజాలా) తొలిచూపులోనే ప్రేమిస్తాడు. అసహజ సన్నివేశాలు, ఎబ్బెట్టు దృశ్యాలతో చిత్రం ఏవగింపు కలిగిస్తుంది.

పాత్రలను తీర్చిదిద్దడంలో ప్రాధాన్యత లోపించింది. గిరిజన యువకుడైన హీరో రాజు పాత్ర అవకతవకలతో తప్ప తడుగులు వేస్తూ సాగుతుంది. పేదవాడైన రాజు ధనవంతురాలైన ఉషను ప్రేమించటం పాత విషయమే. తాను గిరిజనుడినని, పేదవాడినని రాజు, ఉషకు చెప్పకపోవటం - ఉషను మోసగించినట్టే అవుతుంది. అసలు విషయం తెలుసుకున్న ఉష, రాజును అసహ్యించుకొని ఛీకొట్టి దూరంగా వుంచుతుంది. దానితో రాజు చదువును నిర్లక్ష్యం

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

చేస్తాడు. చిన్నతనంలో తనకు ప్రాణబిక్ష పెట్టి చదివిస్తున్న వెల్ఫేర్ ఆఫీసరు పట్ల గౌరవం చూపకుండా రాజు తన చదువు పట్ల నిర్లక్ష్యం చూపటం ఆ పాత్ర తీరుకు మాయనిమచ్చ అవుతుంది. రాజును ఎలాగైనా బాగా చదివించాలన్న అధికారి పట్టుదలతో, రాజును ప్రేమిస్తున్నట్టు నటించమని ఉషను కోరుతాడు. ఆమె అలాగే నటిస్తుంది. రాజు ఆ తర్వాత బాగా చదివి గోల్డ్‌మెడల్ సాధిస్తాడు. రాజు పాత్రలో వ్యక్తిత్వం శూన్యం. డైవంలాంటి ఆఫీసర్ను విస్మరించటం నేరం. ఇలా హీరో పాత్ర ఒడిదుడుకుల పాలైంది. చదువులో గోల్డ్‌మెడల్ సాధించి ప్రేమలో విజయం పొందినా, రాజు పాత్ర చిత్రం విజయానికి తోడ్పడలేక పోయింది.

ఇక ఉష పాత్ర కూడా వ్యక్తిత్వం లోపించింది. గుడ్డిగా రాజును ప్రేమిస్తుంది. అతని పేదరికం ఆలస్యంగా తెలుసుకొని ఛీ కొట్టుంది. ఆ తర్వాత ఆఫీసర్ ప్రమేయంతో రాజును ప్రేమిస్తున్నట్టు నటిస్తుంది. సరైన ఆలోచనా విధానంలేని పాత్ర ఇది. ఉష తండ్రి ఆమె వివాహం పట్ల శ్రద్ధ చూపడు. బాధ్యత తెలియని అనర్థకమైన తండ్రి పాత్ర ఇది.

బ్రహ్మానందం, ఏ.వి.ఎస్, ధర్మవరపు సుబ్రహ్మణ్యం పోషించిన హాస్య పాత్రలు అపహాస్యం పాలయ్యాయి. వీరు కనిపించిన ప్రతి సీనూ వెగటుగావుంది.

సత్యానంద్ మాటలు సరిగా కుదరలేదు. కోటి సంగీతంలో కమ్మదనం కరవైంది. వారి అనుమోలు కెమెరా నీట్‌గా వుంది. రాజు, గజాలా, మురళీమోహన్ బాగా నటించారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం చిత్రం పరాజయానికి ముఖ్యకారణాలయ్యాయి.

ప్రేమపై రవీనా వైరాగ్యం

ప్రేమ, పెళ్లి అంటూ అడ్డమైన తిరుగుళ్లు తిరిగిన రవీనాటాండన్‌కు ఆలస్యంగా జ్ఞానోదయం అయ్యింది. చాలా రోజుల పాటు రవీనాతో తిరిగిన హీరో అక్షయ్ కుమార్ ఈమెనుఛీ కొట్టాక రవీనాకు ప్రేమపై విరక్తి కలిగినట్టుంది.

అన్నీ అయ్యాక మెట్ట వేదాంతం

హీరోయిన్లంతా ప్రేమలకు, పికార్లకు దూరంగా వుంటూ తమ కెరీర్‌ను తీర్చిదిద్దుకోవాలంటుంది. రొటీన్ చిత్రాలకు గుడ్‌బై చెప్పేశానని సటనకు స్కోప్‌వున్న చిత్రాల్లో మాత్రమే నటిస్తానంటున్నా రామె. ఇప్పటికీ తాను అందంగా వుండడానికి బరువు పెరగక పోవడమే కారణమని; భోజనం, వ్యాయామం విషయంలో ఖచ్చితంగా వుండడం వల్ల తన అందం చెడలేదని చెబుతోంది.

భారతి కోరిక

తెలుగులో పాతతరం చిత్రాల్లో నటించిన హీరోయిన్ భారతి, అప్పటి కన్నడ సూపర్‌స్టార్ విష్ణువర్ధన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకొన్నది. విచిత్రమేమంటే ఇప్పటి వరకు వీరిద్దరూ కలసి ఒక్క చిత్రంలోనూ నటించలేదు. తెలుగు, తమిళ, కన్నడ, మళయాళ చిత్రాల్లో నటించిన భారతి భవిష్యత్తులోనూ ఛాలెంజింగ్ పాత్రల పోషణకు 'నై' అంటున్నది. తన భర్త విష్ణువర్ధన్‌తో కలసి నటించాలని చాలా కాలంగా కోరికుందని, అది ఈ జన్మలోనే తీరుతుందన్న ఆశాంకను వ్యక్తం చేసింది.

వారఫలాలు

తేది 24.5.2003 నుండి 30.5.2003 వరకు పుష్యమితో రవి, రాహువులు; పునర్వసులో కుజ, కేతువులు; పుష్యమితో శని; ఆశ్లేషతో గురు; మఘతో బుధ; పుబ్బతో శుక్ర; ఉత్తర, హస్త, చిత్త 1,2 పాదాలలో చంద్రుడు సంచరిస్తాడు.



మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)


ఆరోగ్య లోపం, శ్రమ ఎక్కువగా ఉంటుంది. ఆర్థికస్థితి బాగుంటుంది. రాబడి పెరుగుతుంది. బంధువులలో ఒకరిద్దరికి ఆరోగ్యం లోపిస్తుంది. స్థలం, తబ్బు వ్యవహారాలు పరిష్కారానికి వస్తాయి. ఆత్మీయుల ఆదరణ బాగుంటుంది. వ్యాపారులు, వ్యవసాయ దారులకు రుణాలు అందుతాయి. రాజకీయ, సాంస్కృతిక రంగాల వారికి ప్రోద్బలం బాగుంటుంది. ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. పేర్లు, పెట్టుబడి రంగాలలో అవకాశాలు, ఆదాయం బాగుంటుంది. ఉద్యోగులకు మంచి కాలం. విద్యార్థులకు మంచి అవకాశాలు లభిస్తాయి.



వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)


ఆదాయం తగ్గి, ఆర్థికంగా ఇబ్బందులు పడతారు. వృత్తి, వాణిజ్య రంగాలలో స్తబ్ధత ఉంటుంది. కేసులు, వివాదాలు యథాతథంగా కొనసాగుతాయి. సన్నిహితులతో విభేదాలు కొనసాగు తాయి. ముఖ్యమైన పనులకు ఆటంకాలు కలిగినా ఆగవు. రాజకీయ ప్రాబల్యం కట్టుదిట్టంగా ఉంటుంది. వత్తిడి, కోపం ఎక్కువ. ఉద్యోగులు కార్యభారంతో బాధలు పడతారు. అధికారుల సహకారం బాగుంటుంది. శుభకార్యాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తొందరవద్దు. విద్యార్థులకు అనుకూలత, విద్యా సౌకర్యాలుండవు.



మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికపరంగా లాభసాటిగా ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. బంధువర్గంతో తగాదాలు రావచ్చు. రాజకీయ ప్రత్యర్థుల బాధ ఉంటుంది. అధికారుల వల్ల ఉద్యోగులు ఇబ్బందులు పడతారు. వాణిజ్యపరంగా మంచి అవకాశం వచ్చే సూచన వుంది. ఆరోగ్యం మాత్రం సరిగా ఉండదు. వాహన రిపేర్లు, వస్తు నష్టం ఉంటుంది. శుభ కార్యాలలో పాల్గొనడం, శుభకార్య నిర్ణయాలు జరగడం ఉంటుంది. కేసులు రాజీకి వస్తాయి. విద్యాప్రగతి బాగుంటుంది.



కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికస్థితి బాగుండి ఆదాయం పెరుగుతుంది. రాబడి పెరిగే మార్గాలలో మీ అన్వేషణ అనుకూలిస్తుంది. కుటుంబంలో ఆత్మీయులకు ఆరోగ్య లోపం, అల్పులతో తగాదాలుంటాయి. పాత బాకీల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. వాహన రిపేర్లు, వాహన ప్రమాదాలు ఉండవచ్చు. స్థిరాస్తులపై ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులకు విధి నిర్వహణలో ఇబ్బందులు, అధికారుల వత్తిడులు ఎక్కువగా ఉంటాయి. రాజకీయ రంగాల వారికి మంచి పలుకుబడి, స్వల్ప అనారోగ్య బాధలుంటాయి. శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్ర లాభం, నూతన పరిచయాలుంటాయి.



సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థిక ఇబ్బందులు, అవసరాలకు రుణాలు చేయడం, పనులు తొందరగా జరగక వత్తిడి వుంటుంది. ఆరోగ్య లోపం కలిగే పరిస్థితులున్నాయి. బిడ్డల వల్ల ఖర్చులు, సరైన నిర్ణయాలు తీసుకొనలేక పోవడం ఉంటుంది. ఆర్థికాభివృద్ధికి అవకాశాలు తప్పిపోవచ్చు. శుభకార్యాలలో పాల్గొంటారు. బంధుమిత్రులు సహాయపడతారు. ఉద్యోగార్థులకు అవకాశాలు అందుతాయి. రాజకీయ ప్రాబల్యం పెంచుకుంటారు. క్రయ విక్రయాలు భారాై స్వల్ప లాభాలుంటాయి. విద్యార్థులకు కొంత నిరుత్సాహ కాలం.



కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

వృత్తి, వ్యాపార ఎగుమతుల రంగంలో స్వల్ప ఆదాయం ఉంటుంది. పేర్లు, పెట్టుబడులు నష్టాలు కలిగించ వచ్చు. కేసులు, వ్యవహారాలు వ్యతిరేక ప్రయోజనాలనిస్తాయి. రుణ సమస్యలు కొంత మేరకు పరిష్కారం కావచ్చు. రాజకీయంగా బలపడినా ఇబ్బందులు పెట్టే ప్రత్యర్థులెక్కువ కాగలరు. ఉద్యోగులు పనిభారంతో నలుగుతారు. వ్రాతపూర్వక హామీలు వద్దు. బంధువులతో కలసి ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది.

పంచాంగం

తేది 28 బుధవారంతో కర్తరి సమాప్తం.

మే తిథులు

వైశాఖ బహుళ

తేది 24 శని ఏకాదశి రా 10.23గంలకు
తేది 25 ఆది ద్వాదశి రా 11.36గంలకు
తేది 26 సోమ త్రయోదశి రా 1.00గంలకు
తేది 27 మంగళ చతుర్దశి రా 2.45గంలకు
తేది 28 బుధ అమావాస్య రా 4.45గంలకు
తేది 29 గురు పాడ్యమి పూర్తిగా
తేది 30 శుక్ర చవితి ఉ6.47గంలకు

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ



తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆర్థికపరంగా బాగుండి ఆదాయం పెరుగుతుంది. పనులు మాత్రం త్వరగా జరగవు. శుభవార్తలు వినడం, సన్నిహితులను కలుసుకొనడం, రుణ పరిష్కారాలు చేయడం, ఆశ్చర్యకరమైన వార్తలు వినడం జరుగుతుంది. ఉద్యోగులకు బాధ్యతల భారం పెరగడం, స్థానమార్పులు, అధికారుల వత్తిడులు పెరుగుతాయి. పెట్టుబడులు, షేర్లయందు లాభాలు, విద్యాప్రగతి చక్కగా ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, కేసులు జాప్యం కావడం ఉంటుంది. రాజకీయవర్గాల వారు ప్రత్యర్థుల వల్ల సమస్యలెదుర్కొనాలి.



వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఆదాయం తగ్గిపోతుంది. ఖర్చులు పెరుగుతాయి. దూరదేశ ప్రయాణాలు, దానికి సంబంధించిన పనులు జరుగుతాయి. భూ వివాదాల పరిష్కారాలు, అప్పుల సర్దుబాటు జరుగుతుంది. ఉద్యోగార్థులకు స్వల్ప అవకాశాలు వస్తాయి. ఉద్యోగులకు కార్యభారం, అధికారవర్గాల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. రాజకీయ వర్గాలు ప్రాబల్యం పెంచుకుంటారు. శుభవార్తలు అందుకొనడం, ఆత్మీయులకు ఆరోగ్య లోపం ఉంటుంది. విద్యార్థులకు చక్కని అవకాశాలు వస్తాయి. అప్పుడప్పుడు ఆరోగ్య లోపం ఉంటుంది.



ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)


ఆదాయం, ఖర్చులు సమానంగా ఉంటాయి. శ్రమకు తగిన ఫలితం ఉండదు. కుటుంబంలో కొద్ది విభేదాలు చోటు చేసుకొని, సర్దుబాటు అవుతాయి. అనుకున్న పనులు జరగడంలో ఆలస్యం జరుగుతుంది. కొన్ని ముఖ్య వ్యవహారాలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు స్థానమార్పు, పరివిధాలుగా కార్యభారం, అధికారుల వత్తిడి ఎక్కువగా ఉంటుంది. రాజకీయ వర్గాలకు ప్రత్యర్థుల బాధ ఉంటుంది. శుభకార్యాలలో పాల్గొనడం, కొత్త పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబంలో కొద్ది అపోహలు, అల్పులతో తగాదాలు రావచ్చు. రుణాల వత్తిడి ఎక్కువగా ఉంటుంది.



మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

పనులలో నిదానం, ఆలోచన సరిగా ఉండక కష్టపడతారు. కుటుంబ వ్యవహారాలు కూడా మనస్తాపాన్ని కలిగిస్తాయి. పనులు కూడా నిదానంగా జరుగుతాయి. ఆర్థికస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులు మంచి సామర్థ్యాన్ని, గుర్తింపును పొందుతారు. ప్రైవేటు, శుభకార్యాలలో పాల్గొంటారు. దూరదేశ ప్రయాణాలు నిర్ణయం కావచ్చు. రాజకీయ పలుకుబడి, ప్రాబల్యం బాగుంటుంది. న్యాయపరమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. అనుకోని ప్రయాణాలు, విద్యార్థులకు మంచి అభివృద్ధి ఉంటుంది.



కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

అనుకున్న పనులు విదాసంగా జరుగుతాయి. వృత్తి, వాణిజ్య రంగాలలో ఆదాయం పెరుగుతుంది. వాణిజ్య విస్తరణ అవకాశాలు, పెట్టుబడి రంగాలలో అవకాశాలు బాగుంటాయి. రుణాలు చేయక తప్పని పరిస్థితి ఉంటుంది. ఆరోగ్యం సరిగా ఉండదు. కొత్త వస్తువులు, వాహనాలు కొనే ప్రయత్నాలు చేస్తారు. ఉద్యోగులకు స్థానమార్పులు, పని భారం ఎక్కువగా ఉంటుంది. ఆర్థికపరమైన కొన్ని నిర్ణయాలు తీసుకొంటారు. రాజకీయ, సాంస్కృతిక రంగాల వారికి మంచి ప్రోద్బలం ఉంటుంది. ప్రభుత్వ మూలక సహాయం పొందుతారు.



మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థిక పరిస్థితి లాభసాటిగా ఉండి, ఆదాయం పెరుగుతుంది. ఇంట బయట గుర్తింపు, గౌరవాలు బాగుంటాయి. ఆస్తి, డబ్బు వ్యవహారాలు సర్దుబాటు, పరిష్కారం కాగలవు. వాహనాల రిపేర్లు, వస్తు నష్టం ఉంటుంది. అనుకోని ప్రయాణాలు, శుభకార్యాలలో పాల్గొనడం జరుగుతుంది. రుణ సౌకర్యాలు అందుకుంటారు. పెట్టుబడులలో, వ్యాపారవృద్ధిలో అవకాశాలు దొరుకుతాయి. ఉద్యోగులకు పనిభారం వున్నాపై అధికారుల సహకారం ఉంటుంది. వారం చివరలో మనస్తిమితం సరిగా ఉండదు.

జనవాణి

3వ పేజీ కొరవ

చేపల మార్కెట్ గూర్చి ఎవరికి పట్టదా?

నెల్లూరు డైకస్ రోడ్డులోని చేపలు, మాంసం మార్కెట్టులో దారుణ పరిస్థితులు నెలకొని వున్నాయి. ఈ మార్కెట్ పూర్తిగా శిథిలమై పోయింది. డ్రైనేజీ వ్యవస్థ విఫలమయ్యింది. మురికిమడుగులో, జంతువుల కళేబరాల్లోని వ్యర్థాలతో డ్రైనేజీ నిండిపోయి వాసన కొడుతుంది. ఈ అపరిశుభ్ర వాతావరణంలోనే చేపలు, రొయ్యలు, మాంసం కొనుక్కొవాల్సి రావడం దారుణం. మార్కెట్‌లో పరిస్థితులను చక్కదిద్దకుంటే పార్శ్వపు మించిన భయంకర వ్యాధులు ఇక్కడ పుట్టుకొచ్చినా ఆశ్చర్యపడక్కరలేదు. ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేసిన ఆధునిక కమిళా, చేపల మార్కెట్ వ్యవహారం మునిసిపాలిటి మర్చిపోయింది. చేపల మార్కెట్‌ను, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత మునిసిపాలిటికి లేదా?

నెల్లూరు *వి.వి. సుబ్బారావు*

కుల్లూరు - గూడూరు బస్సు పునరుద్ధరించండి

కుల్లూరు నుంచి ఉదయం 8గంటలకు గూడూరు వెళ్లేందుకు ఒక ఆర్టీసీ బస్ వుండింది. ఈ బస్సు కుల్లూరు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుండేది. ఈ బస్సును ఈ మధ్య రద్దు చేశారు. దీనివల్ల కుల్లూరు గ్రామస్తులు పొదలకూరు వెళ్లి బస్సు మారాల్సి వస్తున్నది. ప్రజలకు సౌకర్యాలు మెరుగు పర్చాల్సింది పోయి అసౌకర్యం కల్పించడం ఆర్టీసీకి తగదు.

కుల్లూరు *సాధు కృష్ణప్రసాద్*

గుంపర్లపాడుకు బస్సు నడపండి

నెల్లూరు - కొండాపురం రూట్‌లో వయా గుంపర్లపాడు గ్రామం మీదుగా గత 25ఏళ్లుగా నడుస్తున్న ఆర్టీసీ బస్సును అన్యాయంగా నిలిపేశారు. ఆర్‌ఎం గారిని కలసి విన్నవిస్తే ఓ వారం రోజులు పునరుద్ధరించి మళ్లీ నిలిపేస్తున్నారు. 10వేల జనాభావున్న గ్రామం పట్ల ఆర్టీసీ ఈ విధంగా చిన్నచూపు చూడడం దారుణం. ఈ బస్సును పునరుద్ధరించడంతో పాటు విజమూరు వెళ్లే బస్సులను కూడా గుంపర్లపాడు గ్రామానికి వచ్చివెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

గుంపర్లపాడు *బి. వెంకటేశ్వరరావు*

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

నెల్లూరు ముచ్చట్లు

వేణుగోపాలస్వామి ట్రస్టీలు

మన్నెం శ్రీనివాసరెడ్డిగారు మేనేజింగ్ ట్రస్టీగా శ్రద్ధగా తదేక ధ్యాన నిష్టాగరిష్టుడుగా పనిచేసి చరితార్థుడైనాడు. ఇంతమాత్రం ఏ దేవాలయ ట్రస్టీ గూడా చేసి యెరుగడు. కాలేజికి డబ్బు అప్పు ఇచ్చే విషయంలో కొంత అలొకిక్కాన్ని ప్రదర్శించినాడనే మాయభిప్రాయం.

ఈ కాలేజి అప్పు విషయంలోని అభిప్రాయభేదంతోనే కాబోలు మేనేజింగ్ ట్రస్టీ షిప్పును ఎసిరెడ్డిగారే తిరుగా స్వీకరించారు. శ్రీనివాసులురెడ్డిగారి నిర్వ్యాజ్య సేవకు మా ధన్యవాదాలు

ఒక్కమాట

ఆ నిత్యానంత స్వాములవారి ఉపన్యాస చివరభాగం ట్రస్టీలమీదకు ప్రసరించడం తప్పుదారి పడుతుందేమోనని ఆనాడే భయపడ్డాను. ఉచిత జ్ఞతవలదా!

గూడూరు దౌష్ట్యం

ఒకనాటి నిశీధంలో పెట్రోమాక్సు లైట్లు పెద్ద మనుషులనే రౌడీలు నక్కా రంగనాయకమ్మ ఆధ్వర్యాన నడుపబడే ఆదివాసి హాస్టలు ఆవరణంలో అప్పటి కప్పుడే మిలటరీ చర్యగా మంత్ర సాన మ్మకు ఒక వసారా వేసి ప్రతిష్టించి పోయినారట.

దీన్ని పెద్ద మనిషి దౌర్జన్యమంటారో, సంసారి న్యాయమంటారో, మీరే నిర్ణయించుకోండి. దీనికి దిక్కు, మొక్కు లేదా ఏమిటి?

-విమర్శకుడు

తెలుసుకోదగిన సంగతులు

* 1952లో 41,37,800 సైకిలు ట్యూబులు మనదేశంలో తయారయ్యాయి. అంతకు ముందు సంవత్సరం 39,41,238 ఉత్పత్తయ్యాయి.

* ఇండియాలో యింకా 21 స్వంత రైల్వేలున్నాయి. వీటి నిడివి 1034మైళ్లు. వీటి విలువ 7,34,00,000 వుంటుంది.

* ఇండియన్ డెడ్‌లెటర్ ఆఫీసుకు అడ్రసులు తెలియని పార్శిళ్లు 1952లో 12,890 వచ్చాయట.

జమీన్‌రైతు

వెంకటరమణ విలాస్ మిద్దెపై,
పాగాతోట, నెల్లూరు. ఫోన్: 2327354

చందా

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ.850లు

తెలియదు

4వ పేజీ కొరవ

వ్యవహారంలో తన ప్రమేయమేమీ లేదని ఛైర్మన్ అనురాధ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీలక్ష్మికి ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది. డిఎంఎ అనుమతిస్తే ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ కంట్రోలింగ్ సిస్టమ్స్ సరఫరా చేసిన ఎస్వీ కమ్యూనికేషన్స్‌కు మొదటి విడతగా 39లక్షలు చెల్లిస్తానని కమీషనర్ సాంబశివరావు మరో ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో తన ప్రమేయమేదీ లేదని; గత కమీషనర్లు ఈ కొనుగోలు ఆర్డర్స్ ఇచ్చారంటున్నారు కమీషనరు. కమీషనర్‌గారి కమీషన్ల కక్కుర్తికి పరాకాష్ఠ ఈ కుంభకోణం. కమీషన్లు పిండుకోవడమే కమీషనరు కర్తవ్యం అన్నంత శ్రద్ధగా మునిసిపాలిటీని పీల్చి పిప్పిచేస్తున్నారాయన. ఈ ఆషాఢభూతి ధనార్తిని ఆపకుంటే మునిసిపాలిటీ చిక్కి శల్యమై పోతుంది. శ్రీలక్ష్మి గారు నెల్లూరు వ్యవహారాల మీద ఒక కన్నేయడం చాలా అవసరం.

మోచర్ల జయంతి సభ

నెల్లూరు వర్థమాన సమాజం, మోచర్ల రామకృష్ణయ్య స్మారక నిధి సంయుక్త యాజమాన్యాన 27తేది టౌన్ హాల్‌లో సరసకవి మోచర్ల రామకృష్ణయ్య 99వ జయంతి సభ జరుగుతుంది. తిరుపతికి చెందిన పండితుడు మైనంపాటి వేంకట సుబ్రహ్మణ్యం, మోచర్ల కవితా వైశారద్యం గూర్చి మాట్లాడి సభా నిర్వాహకుల చేతుల మీదుగా సన్మానం స్వీకరిస్తారు. సాహిత్యాభిమానులను ఈ సభకు తరలిరమ్మంటున్నారు వర్థమాన సమాజ అధ్యక్షుడు అగస్త్యారెడ్డి వెంకురెడ్డి.

విజయవంతంగా ఉపనయనాలు

తుమ్మగుంట ద్రావిడ బ్రాహ్మణ సంఘాల నేతృత్వంలో 18తేది నెల్లూరు బాలాజీనగర్‌లోని వాకాటి నరసయ్య త్యాగరాజ కళ్యాణ మండపంలో జరిగిన సామూహిక ఉపనయనాలు విజయవంతమయ్యాయి. కుర్తాళం పీఠాధిపతి సిద్ధేశ్వరానంద భారతీస్వామి, మాచవోలు రాజశేఖరశాస్త్రి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో 36మందికి ఉపనయనాలు జరిగాయి. ఈ సందర్భంగా 1500 మందికి భోజన వసతి కూడా కల్పించారు.

అక్రమార్కులు

4వ పేజీ కొరవ

స్తులు తమ పిల్లలు పరీక్షలు వ్రాస్తున్నా, వారి పరీక్షా పత్రాలు దిద్దుతున్నా ఆ సెంటర్లలో వుండకూడదు. కాని వెంకటయ్య, గోపాలయ్య స్పాట్ వాల్యూయేషన్ సెంటర్‌లో స్థాయికి మించిన విధులు నిర్వహించి పలు అవకతవకలకు పాల్పడినట్లు తెలిసింది. ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలతో కుమ్మక్కై స్పాట్ వాల్యూయేషన్ కేంద్రంలోని సిబ్బంది పేపర్లను తారుమారు చేశారన్నది ప్రధాన ఆరోపణ. డిఇఓ తనకిష్టమైన స్కూళ్లకు మార్కులను ధారాళంగా వేయను బాగా సహకరించారని గగ్గోలుగా వుంది.

గత ఏడాది ఏడవ తరగతి స్పాట్ వాల్యూయేషన్‌లో జరిగిన అవినీతిని 'జమీన్‌రైతు' బయటపెట్టగా కలెక్టర్ అనంతరాము విచారణకు ఆదేశించి అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రభుచరణ్‌దాస్‌ను సస్పెండ్ చేశారు. కాని విద్యాశాఖాధికారుల్లో కాసింతైనా మార్పు రాలేదు. మళ్లీ పాతబాటలోనే నడిచారు. ఈ అక్రమ మార్కులు, ర్యాంకుల వ్యవహారమై జిల్లా కలెక్టర్ మరొకసారి విచారణ జరపడం అవసరం.

నిధులు

5వ పేజీ కొరవ

తెస్తున్న లయన్స్ క్లబ్, వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ కృషి అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజా పద్మనాభం మాట్లాడుతూ, వెంగళరావు నగర్‌లో త్వరలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. వసంతలక్ష్మి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీమతి వసంతలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలు విడనాడి వైరల్ వ్యాధులు రాకుండా పిల్లలకు వ్యాక్సిన్లు వేయించాలన్నారు. ఈ శిబిరంలో డాక్టర్ రవి 200మంది పిల్లలకు ఉచితంగా టీకాలు వేశారు. ఎపి ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ట్రేడ్ కార్యదర్శి టంగుటూరు రామకృష్ణ, లయన్స్ క్లబ్ మాజీడిస్ట్రిక్ట్ గవర్నర్ యడ్లపల్లి శ్రీనివాసరావు, శ్రీమతి అమృతవల్లి, ఎస్.ఎస్.వి. రామ్మోహన్‌రావు, డి.భాస్కర్, మునిసిపల్ కౌన్సిలర్ ఈశ్వరయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యుద్ధం

9వ పేజీ కొరవ

మానించారని తమ కళాశాలకు చెందిన విద్యార్థుల ఫలితాలను వారు ప్రచారం చేసుకొంటూ తప్పుడు ప్రచారానికి పాల్పడ్డారని పట్టణ సిఐకి ఫిర్యాదు చేశారు. వాస్తవానికి ఏ కళాశాల నుంచి ఎంత మంది విద్యార్థులు పరీక్ష వ్రాశారు, ఎంత మంది ఉత్తీర్ణత శాతం సాధించారు అన్నది ప్రజలకు తెలియనీయకుండా కేవలం ప్రధమస్థానాలు మాత్రం ప్రచారం చేసుకోవడంతో కళాశాలలో చేరే విద్యార్థులలోను వారి తల్లితండ్రులలోను అయోమయ పరిస్థితి నెలకొంటున్నది. వాస్తవంగా ఎక్కువ కళాశాలలో పాసైన వారి శాతం కంటే ఫెయిల్ అయినవారి శాతమే ఎక్కువగా వుంది. మరోప్రక్క రెసిడెన్షియల్ స్కూల్స్ కూడా ఇదే విధమైన తప్పుడు ప్రచారానికి దిగడంతో పాఠశాలల్లో బాగా చదివేవారినే తమ పాఠశాలల నుండి పరీక్షలు వ్రాయించడంతో మిగతావారిని ప్రైవేటు అభ్యర్థులుగానో లేక ఎయిడెడ్ పాఠశాలల నుండి పరీక్షలు వ్రాయించడం వంటి మోసాలకు పాల్పడి తమకు నూటికి నూరుశాతం ఫలితాలు వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటూ విద్యార్థుల తల్లితండ్రులను ప్రైవేటు విద్యాసంస్థలు మోసం చేస్తున్నాయి. విద్యాశాఖ ఏ పాఠశాలలో ఎంత మంది చదువుతుందీ, ఎంత మంది ఉత్తీర్ణత సాధించింది విద్యాసంస్థల వారీగా ప్రకటన జారీచేస్తే ఈ మోసాలకు తెరపడుతుంది.

నెల్లూరు

4వ పేజీ కొరవ

తట్టుకోలేక పోతున్నారు. స్టోన్‌హౌస్‌పేట రేబాలవారి వీధిలోని చిన్న పిల్లలాస్పత్రిలో బుధవారం 30మంది వడదెబ్బ తగిలి చికిత్స పొందుతుండగా, రామచంద్రారెడ్డి ప్రజావైద్యశాలతో పాటు వివిధ చిన్న పిల్లల ఆస్పత్రుల జ్వరంతో చేరిన పిల్లలతో కిటకిటలాడుతున్నాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే భానుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. 11గంటల ప్రాంతం నుంచి మిద్దె ఇళ్లలో వేడి ఆవిర్లు బయలుదేరుతున్నాయి. అర్థరాత్రికి సైతం అవి తగ్గడం లేదు. ఫ్యాన్లు వేస్తే ఈ వేడి మరింత ఎక్కువవుతోంది. ఉక్కపోత, దాహం, ఊపిరాడక జనం సతమతమై గ్రీష్మతాపాన్ని తట్టుకోను పలుపాట్లు పడుతున్నారు. ఈ ఎండ వారం రోజులు ఇలానే కాస్తే పరిస్థితులు మరింత విషమిస్తాయి. ప్రకృతి కరుణిస్తే తప్ప ప్రజలకు ఉపశమనం లేదు.

రోగాలండీ

6వ పేజీ కొరవ

2001లో జరిగిన కౌన్సిలింగ్ సమయంలో భార్యభర్తలిద్దరూ ఆరోగ్యంగానే వున్నారు. 2003కి ఇద్దరూ వ్యాధిగ్రస్తులు అయ్యారా అన్న విషయం విచారణ చేయించాల్సిందే. వీరిద్దరికీ ప్రస్తుతం వారు సమర్పించిన సర్టిఫికేట్స్ (ఆధారాలు) బట్టి 41, 42 నెంబర్లతో కౌన్సిలింగ్‌లో ర్యాంక్ వచ్చింది. అనంతసాగరం నుంచి అచ్చయ్య, షేక్ రబ్బాని అనే టీచర్లు ఇటువంటి సర్టిఫికేట్స్‌పెట్టగా వారికి 40, 51ర్యాంక్ వచ్చింది. వీరిద్దరు గత కౌన్సిలింగ్‌లో జనరల్ కోటాలో వచ్చారు. ప్రభుత్వం నిజంగా వ్యాధిగ్రస్తులైన వారికి బదిలీలలో కొంత వెసులుబాటు కల్పించింది. దీంతో కొందరు టీచర్లు తిరుపతి రుయా ఆస్పత్రి నుంచి 10వేలదాకా ఖర్చుపెట్టి తమకు కిడ్నీలు చెడిపోయాయని, క్యాన్సర్ అని దొంగ సర్టిఫికేట్స్ తెచ్చుకొంటున్నారు. అలాగే బస్సు సౌకర్యం లేని గ్రామాల నుంచి బదిలీలుకోరే వారికి 10 పాయింట్స్ కౌన్సిలింగ్‌లో కలుపుతారు. దీనిని ఆధారంగా చేసుకొని కొందరు టీచర్లు బదిలీలకు బస్సులున్నా సౌకర్యంలేదని దరఖాస్తు చేశారు. వాటిలో గూడూరు మండలం చెన్నూరు, నార్తు రాజుపాళెం, దువ్వూరు, అన్నారెడ్డిపాళెం, పూడిపర్తి, దేవరపాళెం, ఇందుకూరుపేట, బీరంగుంటలతోపాటు దరిదాపులు 300 గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకొన్నారు. బస్సు సౌకర్యం వున్న ఈ గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని బదిలీల కౌన్సిలింగ్‌కు దరఖాస్తు చేసారంటే వీరెంతా తెలివి మీరిపోయారో అర్థమవుతుంది. నిజంగా రెవిన్యూ రికార్డులపరంగా బస్సులేని గ్రామాలుగా ఈ కౌన్సిలింగ్‌లో 17గ్రామాలను గుర్తించారు. అలాంటప్పుడు ఎంత ధైర్యంతో బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ లేనట్లు సర్టిఫికెట్లు సమర్పించారో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం జరగబోయే కౌన్సిలింగ్‌లో లక్షలాది రూపాయలు చేతులు మారేందుకు రంగం సిద్ధమయ్యింది. వీటన్నింటికీ కేంద్రబిందువు డి.ఇ.ఓ. ఆఫీసులోని కంప్యూటర్ సెక్షన్. ఇక్కడ డిఇఓ పోస్ట్ చేసిన మధ్యవర్తికి అడిగినంత ఇస్తే జిల్లాలో కోరుకున్న ప్లేసు లభించినట్లే. జిల్లా కలెక్టరు తక్షణం స్పందించి వ్యాధిగ్రస్తుల ఎస్.ఆర్.లు తెప్పించి వారి సెలవుల వివరాలను, దొంగ సర్టిఫికేట్లను పరిశీలిస్తే డి.ఇ.ఓ. ఆఫీసు అవినీతి భాగోతం బయటపడుతుంది.



బాలాయపల్లి మండలం వాక్కం గ్రామ చెరువులో పశువులు నీరు తాగేందుకు కట్టిన తొట్టిని పరిశీలిస్తున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, గూడూరుఆర్డీఓ సుబ్రహ్మణ్యంరెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి వెంకయ్య

చిలకలా

6వ పేజీ కొరవ

ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డికి ఫోన్‌చేసి చెప్పడంతో ఆదివారం రాత్రి ఆయన దాడులు చేయించారు. హైదరాబాద్, కాకినాడకు చెందిన అమ్మాయిలతో పాటు సురేంద్ర, ఆర్.సుబ్బయ్య, వి.స్వాములు, టి.మస్తాన్, కె.రమేష్‌నాయుడు, బత్తల సురేష్, వాకాడు మురళిలను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. మరికొంత మంది గోడలు దూకి తప్పించుకొన్నారు. పట్టుబడిన వారు సర్వేపల్లిలో ప్రముఖులు కావడంతో కేసు పెట్టకుండా వదలమని పోలీసులపై వత్తిడి తెచ్చారు. కాని ఎస్పీ ఆదేశాలతో చేసిన దాడి కావడంతో ఎస్ఐ వేమారెడ్డి తోకాడించలేక కేసుపెట్టి వీరందరినీ కోర్టుకు హాజరు పర్చారు.

గతంలో మైపాడు బీచ్‌లో జంట హత్యల తర్వాత సందర్శకుల రాకపోకలు తగ్గి కోడూరు బీచ్ వైపు మళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన వనకన్య రిసార్ట్స్ సంఘ విద్రోహ కార్యకలాపాలకు వేదిక య్యింది. ఈ రిసార్ట్స్ ఏర్పాటుకు గ్రామ పంచాయితీ అనుమతి కూడా లేదని తెలిసింది.

రమ్యకృష్ణ

11వ పేజీ కొరవ

వున్నాయా అని అడిగితే ఇవా, సమాధానం దాటవేసింది. ఆ సీన్లు వుండవచ్చు, ఉండకపోవచ్చు. ఆ సినిమా బేసిక్ లైన్‌ను మాత్రమే తీసుకొన్నామని మస్కాకొడుతున్నది. ఇంగ్లీషు చిత్రంలోని సీన్లేవీ లేకుండా హిందీలో ఈ చిత్రం తీయడమెందుకంటున్నారు బాలీవుడ్ జనం. ఈ సినిమా విడుదలైతేగాని దీనిలో ఏముందో తెలియదు.

నెల్లూరు 3వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జిగారి కోర్టులో

ఇ.పి.నెం. 323/2000

ఓ.యస్.నెం. 531/1984

క్వాలిటీ ఏజన్సీస్, రెప్రజెంటెడ్‌బై ప్రొప్రయిటర్ యన్.వి.శేషగిరి రావు, నెల్లూరు.. డిహెచ్‌ఆర్/వాది

వర్సస్

చేతుమళ్ళ సుబ్బరాయుడు.. జె.డి.ఆర్ ప్రతివాది

డు. చేతుమళ్ళ సుబ్బరాయుడు, తండ్రి మునెయ్య, వార్డునెం.20, యింటినెం.1031, కొండదిబ్బ మూలాపేట, నెల్లూరు

నోటీసు

పై డిక్రీహోల్డరు పై E.P. నందు నీకు చెందిన స్టేట్ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ నెం.43/3461 నందలి అమౌంటును పైకోర్టుకు తెప్పించి, దానిని తన డిక్రీ బాకీకిగాను ఇప్పవలసినదిగా కోరుచూ పై E.P. దాఖలు చేయుచున్నారు. పై E.P. వాయిదా 20-6-2003తేదిన నీ నోటీసుపై ఉన్నది. ఆ దినము నీవుగాని, నీ తరపున వకీలుగారి హాజరుపరి అభ్యంతరములున్నచో తెలుపుకోవలసినది. లేనిచో పరోక్షముగ తీర్మానించబడును.

వి.జయరామారావు, బి.ఎ., బి.ఎల్.,
డిహెచ్‌ఆర్ తరపున అడ్వకేటు

స్థాపితం: 1993 విజయానికి సోపానం

సిద్దార్ధ అకాడమి

Ph: 2339841(O), 2329746(R)
ఆంధ్రాబ్యాంకు భవనం
స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2

జిల్లాలో 8 ప్రతిభా అవార్డులను అనేక ఉత్తమ విద్యార్థి పురస్కారాలను కైవసం చేసుకొన్న ఏకైక విద్యా సంస్థ

కోర్సులు ఇంటర్ : C.E.C. / M.E.C./ M.P.C.

డిగ్రీ : B.Com General & B.Com Computer Applications

B.A. : M.E.S./ A.E.S.

ఉత్తమ శిక్షణ, అద్భుత ఫలితాలు అనేక జిల్లా, రాష్ట్ర ర్యాంకులు, సాధారణ ఫీజులు, మెరిట్ విద్యార్థులకు ఫీజు రాయితీలు.

అడ్మిషన్లు జరుగుచున్నవి. సంప్రదించండి

ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్: టి.మాధవరావు M.A., L.L.B. (రిటైర్డ్ ప్రిన్సిపాల్, సర్వోదయ కాలేజ)

శుభాకాంక్షలు



ప్రజా సేవలో అలుపెరుగని బాటసారి
తండ్రికితగ్గ తనయునిగా
కోవూరు నియోజక వర్గాభివృద్ధికి అహరహం
శ్రమిస్తున్న నిత్య శ్రామికుడు
కోట్లాది రూపాయల నిధులు సాధించి
ప్రతి గ్రామంలో అభివృద్ధి ఫలాలు
పండించిన కృషీవలుడు
ప్రజల మనిషి, నల్లపరెడ్డి వంశ కీర్తిని ఇనుమడింపచేస్తున్న

ప్రసన్న కుమార్‌రెడ్డి

ఎమ్మెల్యేగా పది వసంతాలు పూర్తి చేసుకొన్న శుభసమయాన
హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ—
భవిష్యత్తులో ప్రసన్న కుమార్‌రెడ్డి మరెన్నో కీర్తి శిఖరాలు
అధిరోహించాలని ఆకాంక్షిస్తూ—

మీ

ఇప్పగుంట కృష్ణారెడ్డి, ఇప్పగుంట సుగుణమ్మ

జొన్నవాడ దేవస్థానం ఉత్సవ కమిటీ సభ్యురాలు

సంస్మరణ



జననం
21.9.1918

మరణం
29.5.1997

శ్రీగునుపాటి రామచంద్రారెడ్డి గారు

మాజీ శాసనమండలి సభ్యుడు, నెల్లూరు

పరమ పదించి 29.5.2003 తేదీ నాటికి ఆరు సంవత్సరాలు పూర్తవుతాయి

ఆరవ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు శాంతిని కలుగుజేయమని

భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కుటుంబ సభ్యులు

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore